15.05_Thur-Tharanam 1-8.qxd 5/14/2024 8:36 PM Page 1




www.tharanam.net

# తరణం

THARANAM

POSTAL REG-NUMBER CDP/035/2023-2025

RNI NO APTEL/2016/69526

**తరణం శుభమస్తు**

బుధవారం మే 15,2024

శ్రీ క్రోధి నామ సంవత్సరంఉత్తరాయణం - వసంత ఋతువువైశాఖ మాసం - శుక్ల పక్షంతిథి:సప్తమి ఉ5.51 వరకు తదుపరి అష్టమివారం:బుధవారం(సౌమ్యవాసరే ) నక్షత్రం:ఆశ్లేష సా4.57 వరకుయోగం:వృద్ధి ఉ9.28 వరకుకరణం:వణిజ సా5.51 వరకు తదుపరి భద్ర సా6.35 వరకువర్జ్యం:ఉ.శే.వ.6.36 వరకుదుర్ముహూర్తము:ఉ11.29 - 12.21అమృతకాలం:మ3.13 - 4.56రాహుకాలం:మ3.00 - 4.30యమగండ/కేతుకాలం:ఉ7.30 - 9.00

సర్వేజనా సుఖినో భవంతు -శుభమస్తు

వి మల్లికార్జున స్వామి

సంపుటి : 08 సంచిక : 217 వైఎస్ఆర్/కడప బుధవారం 15 మే 2024 ఎడిటర్.. నీలం ఆంజనేయ రెడ్డి పేజీలు :08 వెల: రూ. 4.00

Vol : 08 Issue : 217 YSR/KADAPA Wednesday, 15 May 2024 Editor. Neelam .Anjaneya Reddy Pages:08 Rs. 4.00

# వరుసగా మూడోసారి.. వారణాసి నుంచి నామినేషన్ వేసిన ప్రధాని మోదీ

వారణాసి: మే 14. (తరణం బ్యూరో) సార్వత్రిక ఎన్నికల పోరులో భాగంగా ప్రధాని మోదీ మంగళవారం తన సిటింగ్ నియోజకవర్గం వారణాసి నుంచి నామినేషన్ వేశారు. కీలక ఎన్డీఏ నేతలు వెంటరాగా..ఈ ఉదయం జిల్లా మెజిస్ట్రేట్ కార్యాలయంలో నామినేషన్ పత్రాలు సమర్పించారు. ఈ స్థానం నుంచి ప్రధాని వరుసగా మూడోసారి పోటీ చేస్తున్న సంగతి తెలిసిందే.కార్యక్రమంలో చంద్రబాబు, పవన్..నామినేషన్ కార్యక్రమంలో పలువురు ఎన్డీఏ నేతలు పాల్గొన్నారు. భాజపా జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, కేంద్రమంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్, ఉత్తర్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత పవన్ కల్యాణ్ తదితరులు మోదీ వెంట రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి వచ్చారు.దీనికి ముందు కాశీలోని దశాశ్వమేధ ఘాట్ వద్ద ప్రధాని పూజలు నిర్వహించారు. అక్కడే క్రూజ్ షిప్‌లో పర్యటించారు. కాలభైరవ ఆలయంలో పూజల్లో పాల్గొన్నారు. సోమవారం సాయంత్రం యోగితో కలిసి మోదీ.. ఆరు కిలోమీటర్ల మేర భారీ రోడ్‌షో నిర్వహించిన సంగతి తెలిసిందే. అనంతరం కాశీ విశ్వనాథుడి ఆలయంలో పూజలు చేశారు. రాత్రి ఇక్కడే బస చేశారు.వారణాసితో నా బంధం విడదీయలేనిది: ఎమోషనల్ వీడియో షేర్ చేసిన ప్రధాని మోదీనామినేషన్ నిమిత్తం మోదీ పర్యటన ఏర్పాట్లను హోంశాఖ మంత్రి అమిత్‌షా, సీఎం యోగి ఆదిత్యనాథ్ పర్యవేక్షించారు. ఆ పార్టీ సీనియర్ నేత సునీల్ బన్సల్ చాలా రోజుల నుంచి వారణాసిలో ఉండి పనులను చక్కబెట్టారు. ఇక, ఈ రోజు ఉదయం మోదీ 'ఎక్స్' వేదికగా ఒక ఎమోషనల్ వీడియోను షేర్ చేశారు. కాశీతో ఉన్న అనుబంధాన్ని పంచుకున్నారు. ఏడో విడతలో జూన్ ఒకటిన ఈ స్థానానికి పోలింగ్ జరగనుండగా..



నామినేషన్ దాఖలు చేయడానికి గడువు నేటితో ముగియనుంది. ఇక్కడ ప్రధానిపై కాంగ్రెస్ నుంచి యూపీ రాష్ట్ర పార్టీ శాఖ అధ్యక్షుడు అజయ్‌రాయ్ నిలబడిన సంగతి తెలిసిందే. మోదీపై ఈయన పోటీ చేయడం వరుసగా మూడోసారి కావడం గమనార్హం. 2014లో ప్రధాని తొలిసారి ఇక్కడ పోటీ చేయగా.. 56శాతం ఓట్లతో విజయం సాధించారు. ఆ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన అజయ్ రాయ్‌కి కేవలం 75వేల ఓట్లు దక్కాయి. ఆమ్ ఆద్మీ తరఫున అరవింద్ కేజ్రీవాల్ రెండో స్థానంలో నిలిచారు. ఇక, 2019 ఎన్నికల్లో ప్రధానికి 63 శాతం ఓట్లు రాగా.. అజయ్‌రాయ్‌కి 14శాతం ఓట్లు దక్కాయి.

# ఏపీలో 81 శాతం పోలింగ్ నమోదయ్యే అవకాశం:

## ముకేశ్ కుమార్ మీనా




అమరావతి: మే 14 (తరణం బ్యూరో) రాష్ట్రంలోని కొన్ని చోట్ల రాత్రి 2 గంటల వరకూ పోలింగ్ కొనసాగినట్లు ఏపీ ఎన్నికల ప్రధానాధికారి ముకేశ్‌కుమార్ మీనా వెల్లడించారు. సోమవారం రాత్రి 12 గంటల వరకు దాదాపు 78.25శాతం పోలింగ్ నమోదైందని తెలిపారు.1.2శాతం పోస్టల్ బ్యాలెట్‌తో కలిపి మొత్తం 79.4శాతం ఓటింగ్ నమోదయ్యే అవకాశం ఉందని చెప్పారు. మంగళవారం మధ్యాహ్నం తర్వాత పూర్తి వివరాలు వస్తాయన్నారు. సుమారు 81 శాతం పోలింగ్ నమోదవ్వొచ్చని అంచనా వేస్తున్నామని తెలిపారు. 2019 ఎన్నికల్లో 79.2శాతం పోలింగ్ నమోదైందని గుర్తు చేసిన ఆయన.. 0.6శాతం పోస్టల్ బ్యాలెట్‌తో కలిపి మొత్తం 79.8 శాతం నమోదైందని అన్నారు.మరోవైపు జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ పోటీ చేసిన కాకినాడ జిల్లా పిఠాపురం నియోజక వర్గంలో 86.87 శాతం పోలింగ్ నమోదైంది. పురుషులు 1,03,604 మంది, మహిళలు 1,01,762 మంది, ఇతరులు ముగ్గురు ఓట్లు వేశారు. మొత్తం 2,36,409 ఓట్లకు గానూ 2,05,369 ఓట్లు పోలయ్యాయి.

# పాక్ ప్రభుత్వ కంపెనీలన్నింటిని ప్రైవేటీకరిస్తాం:

## ప్రధాని షెహబాజ్

ఇంటర్నెట్‌డెస్క్: మే 14 (తరణం బ్యూరో)దేశంలోని వ్యూహాత్మక కంపెనీలు మినహా అన్ని ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరిస్తామని పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ పేర్కొన్నారు.దేశాన్ని తీవ్రమైన ఆర్థిక సమస్యల నుంచి బయటపడేయటానికి ఈ నిర్ణయం తీసుకొన్నట్లు వెల్లడించారు. నష్టాల్లో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలపై సమావేశం నిర్వహించిన అనంతరం ఈ ప్రకటన చేశారు. సోమవారం ఐఎంఎఫ్‌తో దీర్ఘకాలం సాయంపై చర్చించిన అనంతరం ప్రైవేటీకరణ దశగా ప్రధాని నిర్ణయం వెలువడటం గమనార్హం.ఇప్పటి వరకు తీవ్ర నష్టాల్లో ఉన్న సంస్థలు మాత్రమే పాక్ ప్రభుత్వ ఆధీనంలో ఉన్నాయి. ఇక ఐఎంఎఫ్ సుదీర్ఘకాలంగా ఆ దేశాన్ని ప్రైవేటీకరణ దిశగా నిర్ణయం తీసుకోవాలని ఒత్తిడి చేస్తోంది. ఈ నేపథ్యంలో మంగళవారం ప్రధాని కార్యాలయం నుంచి కీలక ప్రకటన వెలువడింది. "లాభాల్లో ఉన్నా.. నష్టాల్లో ఉన్నా సరే ప్రభుత్వ రంగ కంపెనీలు మొత్తాన్ని ప్రైవేటీకరిస్తాం" అని దానిలో పేర్కొన్నారు. ఇప్పటికే పాక్ అంతర్జాతీయ ఎయిర్‌లైన్స్ సంస్థ విక్రయ ప్రక్రియను వేగవంతం చేసింది. గత నెలాఖరులో ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న పాక్‌కు మరో 1.1 బిలియన్ డాలర్ల రుణాన్ని ఇచ్చేందుకు అంతర్జాతీయ ద్రవ్య నిధి ) ఎగ్జిక్యూటివ్ బోర్డు



ఆమోదముద్ర వేసింది. 3 బిలియన్ డాలర్ల ప్యాకేజీపై పాకిస్థాన్, ఐఎంఎఫ్ మధ్య జరిగిన ఒప్పందం ఏప్రిల్‌తో ముగిసింది. ఈ క్రమంలోనే చివరి విడతగా రుణాన్ని మంజూరుచేసేందుకు అంగీకారం లభించింది. కాగా.. ఒప్పందంలో భాగంగా ఇప్పటికే పాక్ రెండు విడతల్లో 1.9 బిలియన్ డాలర్లను అందుకుంది.

# మోదీకి నా వంట రుచి చూపిస్తా..

## దీదీ ఆసక్తికర వ్యాఖ్యలు



కోల్‌కతా: మే 14. (తరణం బ్యూరో)శ్రీరామనవమి నవరాత్రుల సమయంలో ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్ చేపలు తిన్న వీడియో ఇటీవల రాజకీయంగా దుమారం రేపిన సంగతి తెలిసిందే. దీనిపై ప్రధాని మోదీ కూడా విమర్శలు చేశారు.ఈ వ్యవహారంపై తాజాగా పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి, టీఎంసీ ) అధినేత్రి మమతా బెనర్జీ స్పందిస్తూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ప్రధాని కోసం ఏదైనా వండేందుకు తాను సిద్ధంగా ఉన్నానని అన్నారు. అయితే దీనిపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి.కోల్‌కతాలో జరిగిన ఎన్నికల ప్రచారంలో దీదీ ( మాట్లాడుతూ.. "నేను నా చిన్నప్పటినుంచి వంట చేస్తున్నా. బాగా వండుతానని చాలామంది చెప్పారు. ప్రధాని కోసం ఏదైనా వండేందుకు సిద్ధంగా ఉన్నా. కానీ నా చేతివంటను మోదీ అంగీకరిస్తారో, లేదో? ఆయనకు ఏది ఇష్టమైతే అదే వండుతా. ఢోక్లా లాంటి శాకాహారంతో పాటు చేపల కూర లాంటి మాంసాహార భోజనం కూడా బాగా వండొచ్చు" అని వ్యాఖ్యానించారు.ఈసందర్భంగా తేజస్వీపై మోదీ విమర్శల గురించి స్పందిస్తూ.. "హిందువుల్లోనూ వివిధ వర్గాలకు చెందినవారివి ప్రత్యేకమైన ఆచారాలు, భిన్నమైన ఆహారపు అలవాట్లు ఉంటాయి. ఓ వ్యక్తి ఆహార అలవాట్లపై నిబంధనలు విధించే హక్కు భాజపా కు ఎక్కడ ఉంది? మన దేశ భిన్నత్వంపై భాజపా అధినాయకత్వానికి పెద్దగా అవగాహన లేనట్లు కన్పిస్తోంది" అంటూ మమత దుయ్యబట్టారు.అయితే, దీదీ వ్యాఖ్యలు విమర్శలకు దారితీశాయి. శాకాహారి అయిన ప్రధానికి మాంసాహారం వండిపెడతానని ఆమె అనడంపై భాజపా నేతలు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. ఆమె ప్రధానిని అవమానిస్తున్నారని మండిపడ్డారు. మరోవైపు, సీపీఎం నేతలు కూడా ఈ వ్యాఖ్యలపై స్పందించారు. 'భాజపా, తృణమూల్ మధ్య ఎలాంటి అవగాహన ఉందో అర్థమవుతోంది' అని విమర్శించారు.

# వైకాపా విధ్వంసాలపై చర్యలు తీసుకోవాలి:

## డీజీపీని కోరిన చంద్రబాబు

అమరావతి: మే 14. (తరణం బ్యూరో)తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, వారి ఆస్తులపై వైకాపా వరుస దాడులు, విధ్వంసాలపై తక్షణం చర్యలు తీసుకోవాలని ఆ పార్టీ అధినేత చంద్రబాబు డిమాండ్ చేశారు.మాచర్ల, చంద్రగిరి, తాడిపత్రి ఘటనలపై డీజీపీతో ఆయన మాట్లాడారు. పోలింగ్ తర్వాత ప్రణాళికాబద్ధంగా మాచర్లలో వైకాపా ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి దాడులకు పాల్పడుతున్నారని ఫిర్యాదు చేశారు. మాచర్లలో వందలమంది ప్రైవేటు సైన్యంతో జరుపుతున్న దాడులను అరికట్టడానికి అదనపు బలగాలను పంపాలని కోరారు. అన్ని గ్రామాల్లో పోలీస్ పికెట్లు ఏర్పాటుచేయాలని, దాడులకు పాల్పడుతున్న వారిని అరెస్టు చేయాలని విజ్ఞప్తి చేశారు. అనేక జిల్లాల్లో పోలింగ్ అనంతరం జరుగుతున్న దాడులను ప్రస్తావించి, శాంతిభద్రతల పరిరక్షణకు తక్షణం చర్యలు తీసుకోవాలని చంద్రబాబు డిమాండ్ చేశారు.తిరుపతి, కారంపూడిలో ఉద్రికత్త వాతావరణంమంగళవారం మధ్యాహ్నం చంద్రగిరి నియోజకవర్గ కూటమి అభ్యర్థి పులివర్తి నానిపై వైకాపా శ్రేణులు దాడికి పాల్పడ్డాయి. తిరుపతిలోని పద్మావతి మహిళా వర్సిటీలో స్ట్రాంగ్ రూమ్ పరిశీలనకు వెళ్లి తిరిగి వస్తుండగా.. నానిపై దాడికి పాల్పడ్డారు. ఈ ఘటనలో నాని భద్రతా సిబ్బందికి గాయాలవ్వగా, కారు ధ్వంసమైంది. దాడిని నిరసిస్తూ తెదేపా నేతలు వర్సిటీ ప్రధాన రహదారిపై బైఠాయించి నిరసన తెలిపారు. మరోవైపు పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గంలో వైకాపా మూకలు మరోసారి రెచ్చిపోయాయి. పోలింగ్ రోజు విధ్వంసం సృష్టించిన ఆ పార్టీ శ్రేణులు ఇవాళ కూడా దాడుల పరంపరను కొనసాగించాయి.



మంగళవారం మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పేటసన్నెగండ్ల గ్రామానికి వెళ్తూ మధ్యలో కారంపూడిలో ఆగారు. ఈక్రమంలో ఒక్కసారిగా తెదేపా కార్యాలయంపై దాడికి దిగారు. కార్యాలయంలోని ఫర్నిచర్‌ను ధ్వంసం చేసి, సమీపంలో ఉన్న వాహనాలను ధ్వంసం చేశారు. రోడ్డు పక్కన తెదేపా నేత జానీబాషా వాహనానికి నిప్పు పెట్టారు. దాడులను ఆపేందుకు యత్నించిన కారంపూడి సీఐ నారాయణస్వామిపై కూడా దాడికి తెగబడ్డారు. పట్టణంలో తీవ్ర భయానక వాతావరణం సృష్టించారు.

# ప్రశాంతంగా ముగిసిన ఎన్నికల పోలింగ్



లక్కిరెడ్డిపల్లి మే 14 తరణం విలేఖరిసార్వత్రిక ఎన్నికల్లో భాగంగా లక్కిరెడ్డిపల్లి మండలంలో సోమవారం ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎలక్షన్ కమిషన్ నిబంధనల ప్రకారం ఉదయం ఏడు గంటలకు మొదలై సాయంత్రం 6 గంటలకు ప్రశాంతంగా పోలింగ్ ముగిసింది. లక్కిరెడ్డిపల్లి మండలంలో రెడ్డివారి పల్లి బూడిది గుంటపల్లి చాగల గుట్టపల్లి పందెల్లపల్లి దప్పేపల్లి కోనంపేట ఎర్రగుడి పాలెం దిన్నెపాడు ఈడిగపల్లి లక్కిరెడ్డిపల్లి మండలంలో ఎన్నికల ప్రశాంతంగా జరిగాయి, ఓటర్లు ఉత్సాహంగా ఉదయం 6 గంటలకే పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరి వారి ఓటు హక్కును వినియోగించుకున్నారు. ముఖ్యంగా 84 సంవత్సరాలు పైబడిన వృద్ధులు వారి ఓటును వినియోగించుకోవడం విశేషం. జిల్లా పోలీస్ శాఖ అధికారి ఆయా పోలింగ్ కేంద్రాల వద్ద భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. మొత్తం మీద లక్కిరెడ్డిపల్లి మండలం 84 ఓటింగ్ శాతం అయింది. అధికారులు గట్టి బందోబస్తు మధ్యలో స్ట్రాంగ్ రూములకు తరలించారు.

# ఓటు హక్కు వినియోగించుకున్న పుట్టా




బ్రహ్మంగారి మఠం, మే 14(తరణం విలేఖరి) :మండలంలోని కొత్తపల్లెలో ఎన్డీఏ కూటమి మైదుకూరు ఎమ్మెల్యే అభ్యర్థి పుట్టా సుధాకర్ యాదవ్ తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరు ఓటును వినియోగించుకోవాలన్నారు. అనంతరం పోలింగ్ సరళిని పరిశీలించారు. పుట్టా సుధాకర్ యాదవ్ వెంట మండల తెదేపా ఇన్చార్జి పుట్టా ఆనంద్, మండల తెదేపా అధ్యక్షుడు చెన్నుపల్లి సుబ్బారెడ్డి, ముదుమాల పోలిరెడ్డి, యస్ఆర్ శ్రీనివాసుల రెడ్డి తదితరులు ఉన్నారు.

# కార్యకర్తల కృషి పట్టుదల మరవలేనిది

## ఎన్డీఏ కూటమి కార్యకర్తలకు అండగా ఉంటా
## రాజంపేట జనసేన నాయకులు అతికారి కృష్ణ



సిద్ధవటం మే14(పత్తి శ్రీనివాసులు తరణం విలేఖరి) జరిగిన సార్వత్రిక ఎలక్షన్లో ఎన్డీఏ కూటమి కార్యకర్తలు రాజంపేట ఎమ్మెల్యే అభ్యర్థి,సుగవాసి బాలసుబ్రమణ్యం,పార్లమెంట్ అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి కూటమి అభ్యర్థుల గెలుపు కోసంఅహర్నిశలు కష్టపడ్డ కూటమి కార్యకర్తలకు రాజంపేట నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు అతికారి కృష్ణ కృతజ్ఞతలు తెలియజేశారు ఈ సందర్భంగా అతికారి కృష్ణ మాట్లాడుతూ సిద్ధవటం మండలంలో ప్రశాంతంగా ఎలక్షన్ జరపడానికి మండల అదికార యంత్రాంగం పోలీస్ శాఖ ప్రత్యేక చొరవతో ఎలాంటి ఘర్షణలు లేకుండా పోలింగ్ ప్రశాంతంగా జరిగిందని ఎన్డీఏ కూటమి కార్యకర్తలు పార్టీ అభ్యర్థుల విజయం కోసం మండల పరిధిలో అన్ని గ్రామపంచాయతీలో కష్టపడ్డారని మన ప్రభుత్వం వచ్చాక అందరినీ గుర్తిస్తామని ఆయన అన్నారు వైయస్సార్ పార్టీ అధికార దాహంతో ఎన్నో కుట్రలు చేసిందని అధికారం ఎవరికి శాశ్వతం కాదని ఆయన అన్నారు

# మదనపల్లె నియోజకవర్గం లో ఏకపక్షంగా సాగిన ఎన్నికలు.

**30 వేల మెజారిటీతో ఎమ్మెల్యేగా నిస్సార్ అహమ్మద్ గెలవ బోతున్నారు.**
**ఎంపీ గా పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి హ్యాట్రిక్ సాధిస్తున్నారు.**
**అధికారం లోకి వచ్చేది సంక్షేమ ప్రభుత్వమే.**
**వైఎస్ఆర్సిపి నాయకులు సుస్పష్టం.**




మదనపల్లె మే 14, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :మదనపల్లె నియోజకవర్గం లో ఏకపక్షంగా ఎన్నికల కొన సాగాయిని, అధికారం లోకి వచ్చేది సంక్షేమ ప్రభుత్వమే నని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దేశాయ్ తిప్పా రెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం స్థానిక డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి కార్యాలయం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశానికి మాజీ ఎమ్మెల్యే దేశాయ్ తిప్పా రెడ్డి, మాజీ ఎమ్మెల్సి నరేష్ కుమార్ రెడ్డి, ఏపీఎండిసి చైర్ పర్సన్ షమీమ్ అస్లాం, డాక్టర్ ఏ వి సుబ్బారెడ్డి, సర్పంచ్ ఆనంద పార్థసారథి, ఈశ్వరయ్య, నాయకులు వెలుగు చంద్ర, దండు రామాంజులు, జన్నే రాజేంద్ర నాయుడు లు హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ దేశాయ్ తిప్పా రెడ్డి మాట్లాడుతూ జూన్ 3 న జరిగే ఓట్లు లెక్కింపు లో నిస్సార్ అహమ్మద్ ఎమ్మెల్యే గా 30 వేల మెజారిటీతో గెలవ బోతున్నారని చెప్పారు. అలాగే రాజం పేట పార్లమెంట్ అభ్యర్థి గా పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి హ్యాట్రిక్ విజయాన్ని సాధిస్తున్నా రన్నారు. ఈ విజయానికి అహర్నిశలు శ్రమించిన నాయకులకు, పార్టీ శ్రేణులకు, కార్య కర్తలకు, అభిమానులకు ధన్యవాదాలు తెలిపారు. జగనన్న పై అభిమానంతో ఎండ వేడిమికి, ఉక్కపోతను భరించి వర్షాన్ని లెక్కచేయకుండా గంటల తరబడి క్యూలైన్లో నిల్చుని ఓటు వేసిన ఓటరు దేవుళ్ళకు కృతజ్ఞతలు చెప్పారు. తెలుగుదేశం పార్టీ నియోజకవర్గంలో పార్టీ శ్రేణులకు, కేడర్ ను మోసం చేసిందని ఆరోపించారు. పార్టీ ఇచ్చిన హామీనే పట్టించు కోలేదన్న భావన టిడిపి శ్రేణుల్లో వ్యక్తం అవుతొందని ఎద్దేవా చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఫ్యాన్ ప్రభంజనం కనబడుతోందని ఎన్నో కష్టనష్టాలను ఎదురొడ్డి సంక్షేమ ప్రభుత్వం గెలుపుకు శ్రమించిన ప్రతి ఒక్కరికి రుణపడి ఉంటామన్నారు. మాజీ ఎమ్మెల్సి నరేష్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఐదు నెలలుగా వైఎస్ఆర్సిపి విజయం కోసం అహర్నిశలు శ్రమించిన పార్టీ అభిమానులు, పార్టీ శ్రేణులు, ప్రజలు, కార్యకర్తలకు, నాయకులకు పేరుపేరునా ధన్యవాదాలు చెప్పారు. ఎన్నికల్లో మహిళల ఓటు శాతం గణనీయంగా పెరిగిందని ముఖ్యమంత్రిగా జగన్ ను చేసుకోవాలని ఆలోచన తోనే మహిళలు ముందు కొచ్చి ఓటు వేశారన్నారు. వైయస్సార్సీపీకి మద్దతు ఇచ్చిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. కుప్పం నియోజకవర్గం లో వైసిపి గెలవబోతోందని, గతంలో ఎన్నడూ లేని విధంగా అక్కడ 90 శాతం పోలింగ్ జరిగిందని, భరత్ ఎమ్మెల్యే అవుతున్నారని ధీమా వ్యక్తం చేశారు. షమీమ్ అస్లాం మాట్లాడుతూ మదనపల్లె నియోజకవర్గంలో వైఎస్సార్సీపి గెలుపు కోసం పనిచేసిన పార్టీ కుటుంబ సభ్యులందరికీ ధన్యవాదాలు చెప్పారు. ఈ విజయంలో భాగస్వాములైన సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, ఎంపీటిసిలు, కౌన్సిలర్లు, కార్యకర్తలు, నాయకులు ఐకమత్యంతో సమిష్టిగా పనిచేయడం వల్లనే ఇంతటి ఘనవిజయం సాధించ బోతుందన్నారు. తెలుగుదేశం పార్టీ స్లిప్పులు పంచి, ప్రలోభాలకు గురిచేసి, ఓటర్లను పక్కదారి పట్టించిందని విమర్శలు గుప్పించారు. 2.5 లక్షల ఓట్లు మెజారిటీ తో పీవి మిథున్ రెడ్డి విజయం సాధిస్తున్నారని ప్రకటించారు. ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహమ్మద్ మాట్లాడుతూ హోరా హోరీగా జరిగిన ఎన్నికలలో పార్టీ విజయం కోసం ప్రతి ఒక్కరూ ఐకమత్యంతో పనిచేశారని కితాబు నిస్తు కృతజ్ఞతలు చెప్పారు. వారి రుణం ఎప్పటికీ తీర్చుకో లేనన్నారు.భవిష్యత్తులోనూ ఇదే స్ఫూర్తితో వచ్చే ఐదేళ్లు, ప్రజలకు పార్టీ శ్రేణులకు తోడ్పాటును అందిస్తానని స్పష్టం చేశారు.పార్టీ ప్రజా ప్రతినిధులను, నాయకులను కలుపుకొని,ప్రజలను సమన్వయం చేసుకొని నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడతానన్నారు. ఈ కార్యక్రమం లో వైఎస్ఆర్సిపి ప్రజా ప్రతినిధులు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జూన్ నుంచి మదనపల్లి నియోజకవర్గానికి మహర్దశ పడుతుంది.

**ఎన్నికల్లో వైసిపి విచ్చల విడిగా డబ్బు పంచి పెట్టింది.**
**గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో పెరిగిన ఓట్లే టిడిపి విజయానికి నిదర్శనం.**
**రాష్ట్రం లో 160 స్థానాల్లో వైకాపా ఓడి పోతోంది.**
**పోస్టల్ బ్యాలెట్ లో టిడిపి 85 శాతం ఓట్లు వచ్చాయి**
**నియోజకవర్గంలోని అన్ని పోలింగ్ బూతుల్లో వైసిపి వెనుకబడింది.**
**ఉమ్మడి పార్టీల టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి షాజహాన్ భాష వెల్లడి.**



మదనపల్లె మే 14, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :జూన్ నెలలో వెలువడే సార్వత్రిక ఎన్నికల ఫలితాలతో మదనపల్లి నియోజకవర్గానికి మహర్దశ పడుతుందని ఉమ్మడి పార్టీల కూటమి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి షాజహాన్ భాష వెల్లడించారు. మంగళవారం స్థానిక సుభాష్ రోడ్డు లో తమ స్వగృహం వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో అయన మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో వైసిపి విచ్చల విడిగా డబ్బు పంచి పెట్టిందని విమర్శలు గుప్పించారు.గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో పెరిగిన ఓట్లే టిడిపి విజయానికి నిదర్శనమని పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 160 అసెంబ్లీ స్థానాల్లో వైకాపా ఓడి పోతోందని జోస్యం చెప్పారు. పోస్టల్ బ్యాలెట్ లో టిడిపి కి 85 శాతం ఓట్లు వచ్చాయిని, వైసీపీ కేవలం 15 శాతానికే పరిమితం అయ్యిందన్నారు. ఎన్నికల సమయం ప్రారంభమైన ప్పటి నుంచి తనతో కలసి పనిచేస్తూ తన అడుగులో అడుగులు వేసిన పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, పార్టీ శ్రేణులకు, అభిమానులకు కృతజ్ఞతలు చెప్పారు. మదనపల్లి నియోజకవర్గం లో పసుపు జెండా ఎగురవేయడం కోసం అలుపెరగక శ్రమించారని తొందరలోనే అందుకు ఫలితం అందుకో బోతున్నామని విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. వైయస్సార్సీపి ఇసుక మాఫియా, మద్యం మాఫియా, మెడికల్ మాఫియా, ల్యాండ్ మాపియా ల ద్వారా సంపాదించిన డబ్బు ను ఓటర్లు కు పంచి పెట్టినంత మాత్రాన ఎన్నికల్లో తెలుగు దేశం విజయాన్ని అడ్డు కోలేరన్నారు. నియోజక వర్గం వ్యాప్తంగా 1 నుండి 260 వరకు అన్ని పోలింగ్ బూతుల్లో ను వైసిపి వెనుక బడిందన్నారు. ప్రజలంతా తెలుగుదేశం పార్టీని గెలిపించుకోవాలని నిర్ణయానికి వచ్చి ఓట్లు వేశారని వెల్లడించారు. వైయస్సార్సీపిని మరో మారు గెలిపిస్తే తమ భూములు, ఇండ్లు తమకు దక్కవనే ఆందోళన ప్రజల్లో పెరిగిందని, దీంతో పెద్ద ఎత్తున ఓటింగ్ కూడా పెరిగిందన్నారు. ఇందులో భాగంగా పట్టణం లో 14 శాతం వరకు 30 వేల ఓట్లు పెరిగాయాని వివరించారు. రాత్రి సుమారు 10.30 గంటల వరకు గ్రామాల్లో టిడిపి ని గెలిపించాలనే అ అకాంక్షతో క్యూలైన్లో వేచి ఉండి ఓట్లు వేశారని గుర్తు చేశారు. మదనపల్లి పట్టణంలో పెరిగి పోయిన ట్రాఫిక్ సమస్య, అసంపూర్తిగా ఆగిపోయిన సమ్మర్ స్టోరేజ్ ట్యాంకుల నిర్మాణ పనులు, తాగునీటి ఇబ్బందులు, కుంటుబడిన అభివృద్ధి తెలుగుదేశం పార్టీ విజయానికి సోపానాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో నాయకులు నాగార్జున బాబు, నాదెండ్ల విద్యాసాగర్, పనికర్ రెడ్డి, పులి మహాలక్ష్మి, రాధమ్మ దొరస్వామి కత్తి లక్ష్మన్న స్వామి పొదల నరసింహులు, అంజన్న యర్రబల్లి వెంకట రమణారెడ్డి, బొమ్మిశెట్టి పురుషోత్తం,ట్రాన్స్. డాన్స్ రెడ్డెన్న, మల్లికార్జున నాయుడు తో పాటు పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధల నడుమ శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి జయంతి ఉత్సవాలు ప్రారంభం.



మదనపల్లె మే 14, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) : ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి జయంతి ఉత్సవాలు మంగళవారం ఘనంగా ప్రారంభ మయ్యాయి. ఆర్యవైశ్య సంఘం, ఆర్యవైశ్య మహిళా సంఘం మరియు అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో ఈనెల 14 నుండి 20వ తేదీ వరకు ఈ ఉత్సవాలు జరుగ నున్నాయి. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం సభ్యులు మాట్లాడుతూ అమ్మవారి జయంతి ఉత్సవాలలో భాగంగా 14వ తేదీ సుప్రభాతం, గణపతి పూజ,శ్రీవాసవి సహస్రనామ పారాయణం,15వ తేదీ అభిషేకం, అలంకరణ శ్రీ లలితా సహస్రనామ పారాయణం,16వ తేదీ అభిషేకం,నిత్య కైంకర్యం,శ్రీ వాసవి సహస్రనామ పారాయణం,17వ తేదీ చిన్నారి దేవత శ్రీయ,గాన కచేరి అన్నమాచార్య కీర్తనలు తదితర కార్యక్రమాలను నిర్వహించడం జరుగు తుందన్నారు.అదేవిధంగా ఈనెల 18వ తేదీ (శనివారం) అమ్మవారి జయంతిని పురస్క రించుకుని శ్రీప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవస్థానం నుండి కన్యకలు,దంపతులచే గంగ తెచ్చుట,స్వస్తివాచనం కలశ స్థాపన,నవగ్రహ పూజ,అమ్మవారికి పంచామృతాభిషేకం,విశేష అలంకారం,గణపతి హోమం నవగ్రహ హోమం,మృత్యుంజయ హోమం,వాసవి మాత మూలమంత్ర హోమం,పూర్ణాహూతి,మహా మంగళ హారతి,తీర్థ ప్రసాద వినియోగం తదితర కార్యక్రమాలను నిర్వహిస్తారు.ఆర్యవైశ్య యువకులచే ఆర్యవైశ్య హాస్టల్ నుండి ఉదయం 10 గంటలకు భారీ బైక్ ర్యాలీ ప్రారంభమవుతుంది.అదేరోజు పుష్పపల్లకిపై నాణేలు,బాణసంచాలతో అంగరంగ వైభవంగా అమ్మవారిని ఊరేగిస్తా మన్నారు.అమ్మవారి గుడి నుండి నెహ్రూబజార్, కమ్మవీధి,శాస్త్రీ వీధి,నెహ్రూబజార్,అప్పారావు వీధి,దక్నిపేట, ఆర్.ఆర్.వీధి,చిత్తూరు బస్టాండ్,టౌన్ బ్యాంకు సర్కిల్,సి.టి.యం.రోడ్డు ఈస్ట్ కొత్తపేట,సుభాష్ రోడ్,సాయిబాబా గుడి,సబ్ కలెక్టర్ ఆఫీస్ మీదుగా ఈ ఊరేగింపు సాగుతుందన్నారు. మధ్యాహ్నం 1 గంటకు ఆర్యవైశ్య కళ్యాణ మండపం నందు భోజనం వసతి ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. 19వ తేదీ అమ్మవారి శయనోత్సవం,20వ తేదీ అమ్మవారి జయంతి ఉత్సవాలు ముగింపు కార్యక్రమం జరుగుతుందన్నారు.కావున అమ్మవారి జయంతి ఉత్సవాలకు ఆర్యవైశ్య కుల బాంధవులు,పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో హాజరై తీర్థప్రసాదాలు స్వీకరించి అమ్మవారి కృపకు పాత్రులు కావాలని విజ్ఞప్తి చేశారు.

15.05_Thur-Tharanam 1-8.qxd 5/14/2024 8:36 PM Page 3



# వీరబ్రహ్మేంద్ర స్వామి ఆరాధన గురుపూజ మహోత్సవాలు

## - ఆరు రోజుల పాటు నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం ఏర్పాట్లు






బ్రహ్మంగారి మఠం, మే 14( బాల గురయ్య, తరణం విలేఖరి) : జగద్గురు శ్రీ మద్విరాట్ పోతులూరు వీరబ్రహ్మేంద్ర స్వామి ఆరాధన మహోత్సవాలకు బ్రహ్మంగారి మఠం సిద్ధమవుతోంది. ప్రపంచంలో ఏ వింత జరిగినా 'బ్రహ్మం గారు అప్పుడే చెప్పారు' అనడం మనం వింటుంటాం. అలాంటి మహిమాన్వితుడు సంచరించిన పుణ్యభూమి వైయస్ఆర్ జిల్లా బ్రహ్మంగారి మఠం. ఇక్కడే సజీవ సమాధి పొందిన వీరబ్రహ్మేంద్ర స్వామి 331 వ ఆరాధన గురుపూజ మహోత్సవాలు ఈ నెల 14 వ తేదీ నుంచి 19 వ తేదీ వరకు ఘనంగా నిర్వహించనున్నారు. ఇందుకోసం అధికార యంత్రాంగం ఏర్పాట్లు చేస్తోంది.- సన్మార్గంలో నడిపించడానికే .... మానవులకు జ్ఞాన బోధన చేసి, సన్మార్గంలో నడిపించడం కోసం వీరబ్రహ్మేంద్ర స్వామిగా మహా విష్ణువు అవతరించారని భక్తుల నమ్మకం. ఆయన విశ్వబ్రాహ్మణ దంపతులైన ప్రకృతాంబ, పరిపూర్ణయాచార్యులుకు ఉత్తరప్రదేశ్ లోని సరస్వతీ నదీ తీరంలో క్రీ.శ.1608 లో జన్మించారు. వెంటనే తల్లిదండ్రులను కోల్పోయి అత్రి మహాముని ఆశ్రమంలో శిష్యుడిగా పెరిగారు. కర్ణాటక రాష్ట్రం పాపాగ్ని మఠం (ప్రస్తుతం చిక్బల్లాపూర్ జిల్లాలోని కళవారహళ్లిలో ఉంది) మఠాధిపతులు యనమందల వీరభోజయాచార్య, వీర పాపమాంబ ఆయనను దత్తత తీసుకున్నారు. వీరభోజయాచార్య మరణించిన తర్వాత.. తన ఎనిమిదో ఏటనే లోక సంచార నిమిత్తం బయలు దేరుతారు. పుణ్య క్షేత్రాలు సందర్శిస్తూ.. నంద్యాల జిల్లా బనగానపల్లెకు చేరుకున్నారు. అక్కడ గరిమిరెడ్డి అచ్చమ్మ ఇంటిలో గోపాల కుడిగా ఉంటూ... రవ్వలకొండలోని గుహలో కాలజ్ఞాన రచన చేశారు. ఆ తాళపత్ర గ్రంథాలు అచ్చమ్మ ఇంటిలో భద్రపరిచారు. యాగంటి గుహలో తపస్సు చేస్తూ ఆత్మ లింగాన్ని ప్రతిష్ఠించి లోక సంచార నిమిత్తం బయలు దేరారు.- దేశ నలుమూలలా సంచారంఆయన దేశ నలుమూలలా సంచారం చేశారు. మైదుకూరు నియోజకవర్గం చాపాడు మండలం అల్లాడుపల్లెలో తాను శిల్పీకరించిన వీరభద్రస్వామి శిలా విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. కందిమల్లాయపల్లెలో స్థిర నివాసం ఏర్పాటు చేసుకున్నారు. మైలవరం మండలంలోని పెద్ద కొమెర్ల గ్రామానికి చెందిన శివకోటయాచార్య పుత్రిక గోవిందమాంబను వివాహం చేసుకోగా.. వారికి ఐదుగురు కుమారులు, కుమార్తె సంతానం. మహమ్మదీయ తెగకు చెందిన సిద్దయ్య, దళితుడైన కక్కయ్యను శిష్యులుగా స్వీకరించారు. శిష్యగణ సమేతంగా దేశ నలుమూలల సంచరించి వేదాంత తత్వ ప్రచారం చేశారు. కలియుగంలో పాపభారం అధికమైనప్పుడు తాను వీరభోగ వసంతరాయులుగా జన్మించి ధర్మ సంస్థాపనం గావి స్తామన్నారు. 85 ఏళ్ల వయసులో (1693) వైశాఖ శుద్ధ దశమినాడు సజీవ సమాధి నిష్ఠ వహించారు. వీరబ్రహ్మేంద్ర స్వామిచే ప్రసిద్ధి పొందుట చేత కందిమల్లాయ పల్లె తర్వాతి కాలంలో బ్రహ్మంగారి మఠంగా పేరు పొందింది.- భారీ ఏర్పాట్లుస్వామి సజీవ సమాధి నిష్ఠ పొందిన వైశాఖ శుద్ధ దశమి సందర్భంగా ఏటా ఆరాధన గురుపూజ మహోత్సవాలు ఆరు రోజుల పాటు కనుల పండువగా నిర్వహిస్తారు. ఈ నెల 14 వ తేదీ నుంచి నుంచి 19 వ తేదీ వరకు నిర్వహించనున్నారు. దేశంలోని ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, ఒడిషా, మహారాష్ట్ర తోపాటు పలు రాష్ట్రాల నుంచి ఆశేష భక్తజనం తరలిరానున్నారు. దేవదాయ శాఖ అధికారులు, మఠం నిర్వాహకులు, స్వామి శిష్య బృందం ఏర్పాట్లు చేస్తున్నారు.- దర్శనీయ స్థలాలు బ్రహ్మంగారి మఠం సందర్శించిన భక్తులు వీరబ్రహ్మేంద్ర స్వామి సజీవ సమాధి, కాలజ్ఞాన ప్రతులు, నివాస గృహం, స్వామి తవ్విన బావి, పోలేరమ్మతో నిప్పు తెప్పించిన రచ్చబండ, ఈశ్వరీదేవి మఠం, కక్కయ్య మఠం, పోలేరమ్మ గుడి, రామాలయం (భజన మందిరం), అచలానంద స్వామి ఆశ్రమం, మద్దాయత్రి విశ్వకర్మ వంశవృక్ష దేవాలయం.. ఈశ్వరీదేవి తపస్సు చేసిన గుహ, బ్రహ్మంసా గర్, ముదుమాల లోని సిద్దయ్య మఠం, అక్కంపేట లోని నాగలింగేశ్వర స్వామి అలయం దర్శించుకోవచ్చు.

# సీబీఎస్ఈ ఫలితాలలో శాన్వి ప్రభంజనం

## 94.2 శాతం మార్కులతో టాపర్ గా నిలిచిన శ్రీ మిత్ర




రాజంపేట.మే.14 (తరణం ప్రతినిధి) సీబీఎస్ఈ 2023 -24 గ్రేడ్స్ ఫలితాలలో రాజంపేట మండల కేంద్రంలోని తాళ్లపాక వద్ద ఉన్నటువంటి శాన్వి ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులు నూరు శాతం ఉత్తీర్ణత సాధించారని ప్రిన్సిపాల్ బచ్చోటి విజయనిర్మల మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఫలితాలలో 13 మందికి డిస్టింక్షన్, 9 మందికి ఫస్ట్ క్లాస్, 14 మందికి సెకండ్ క్లాస్, 2 రికి థర్డ్ క్లాస్ స్థానాలలో ఉత్తీర్ణత సాధించారన్నారు.ఈ ఫలితాలలో 94.2 శాతంతో ప్రథమ స్థానంలో శ్రీమిత్ర, 93.2% తో రెండవ స్థానంలో స్నోహిత, 91% తో తృతీయ స్థానంలో శివ లక్ష్మి నిలిచారు. ఈ సందర్భంగా చైర్మన్ కొండూరు శరత్ కుమార్ రాజు, సి. ఇ. ఓ శంకర్ రాజు, మనేజింగ్ డైరెక్టర్ భారత్ కుమార్ రాజు విద్యార్థులను ప్రోత్సహించి, ఉపాధ్యాయులను అభినందించారు.

# ఓటు వేసినందుకు తాగునీరు ఇవ్వలేదు



లక్కిరెడ్డిపల్లి మే 14 తరణం విలేఖరిగ్రామంలో బి ఎర్రగుడి బి ఏ నాగిరెడ్డిపల్లి లో నివసించే ప్రజలు గత పది సంవత్సరాలుగా గోపాయ గుండు వెళ్లే దారిలో కంకర మిషన్ ఎదురుగా ఉన్న బోరు నుండి మంచినీరు తెచ్చుకుంటున్నారు. ప్రజలు తెలుగుదేశం పార్టీకి ఓటు వేసినందుకు బోర్ నుండి నీటిని తీసుకు వెళ్లేందుకు రావద్దని అనడంతోప్రజలుఇబ్బందులకుగురవుతున్నారు. తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కి గ్రామ ప్రజలు సమస్య గురించి తెలియజేయడమైనది

# ప్రమాదకరంగా మారిన అయ్యవారిపల్లి రోడ్డులో బహుదా కాలువ పై బ్రిడ్జి.

## రోడ్డు క్రింది బాగాన కోతకు గురైన మట్టి.
## సిదిలమైన ఇసుక మూటలు.
## అధికారులు స్పందించి యుద్ధ ప్రాతిపదికన మరమ్మత్తులు చేయాలని ప్రజల డిమాండ్.



మదనపల్లి మే 14, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) మదనపల్లి నియోజకవర్గం నిమ్మనపల్లి మండలం రెడ్డివారిపల్లి గ్రామ పంచాయితీ యర్రాతివారిపల్లి నుంచి అయ్యవారిపల్లి వెళ్లే రోడ్డు ఒక కిలోమీటర దూరంలో గతంలో కురిసిన భారీ వర్షాలకు బ్రిడ్జి కొట్టుకోపోకుండా ఇసుక సంచులతో నింపి ఉంచారు. అయితే ఇటీవల వంతెన క్రింది బాగాన వేసిన ఇసుక సంచులు చిరిగి పోవడం తో రోడ్డు క్రింద భాగం కాళీ అయ్యింది. ఈ మార్గం లో రైతులు పండించిన టమోటోలు, ఉద్యాన వన పంట లు, కూర గాయాలు, స్కూల్ బస్సులు రాకపోకలు సాగిస్తున్నాయి. ప్రస్తుతం మండలం లో వర్షాలు కురవడం మొదలు కావడం తో రోడ్డు భద్రత పై సమీపంలో ని గ్రామాల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అయ్యవారిపల్లి నుంచి మదనపల్లి కి రాక పోకలు సాగించే ప్రజలకు ప్రధాన మార్గం కావడం తో సంబంధిత అధికారులు యుద్ధ ప్రాతిపదికన మరమ్మత్తు పనులు పూర్తి చేయాలని కోరుతున్నారు. సుమారు 30 కిలోమీటర్లు దూరం నుండి వర్షాలు పడితే బహుదా కాలువ ద్వారా ప్రాజెక్ట్ లోని నీరు చేరుతుంది. వర్షాలు అధికంగా కురిస్తే రోడ్డు పై భాగం లో మీటర్ ఎత్తు వరకు నీటి ప్రవాహం ఉంటుంది. ఎడారి లో సుమారు ఆరు నెలలు ఈ మార్గం లో వంతెన క్రింద నీటి ప్రవాహం కొనసాగుతుంది. ఇదే మార్గం లో మరో చోట మలుపు వద్ద రోడ్డు పైన వర్షపు నీరు ప్రవహిస్తూ క్రింది భాగం మొత్తం మట్టి కోతకు గురైంది. దీనిపై స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు చర్యలు చేపట్టాల్సి వుంది.

# సార్వత్రిక ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించు కున్న అందరికి అభినందనలు.

## ఇండియా కూటమికి మద్దతు ఇచ్చిన వారికి ధన్యవాదములు.
## సిపిఎం జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు.



మదనపల్లి మే 14, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :13వ తేదీన జరిగిన పోలింగ్ లో ఎండను సైతం లెక్కచేయకుండా అర్ధరాత్రి వరకు క్యూలో నిలబడి ఓటు వేసిన లక్షలాదిమంది జిల్లా ప్రజలకు సిపిఎం అన్నమయ్య జిల్లా కమిటీ తరఫున ఆ పార్టీ జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు ధన్యవాదాలు తెలిపారు. మంగళవారం స్థానిక సీపీఎం కార్యాలయం లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాలో రాజంపేట పార్లమెంటు, అరు అసెంబ్లీ నియోజకవర్గాలు సహా ఇండియాబ్లాక్ లోని సిపిఐ, కాంగ్రెస్ పార్టీలకు ఓటేసిన ప్రజలకు, శ్రేయోభిలాషులకు ఎన్నికల్లో పనిచేసిన కార్యకర్తలు, నాయకులకు సిపిఎం అభినందనలు తెలియజేస్తున్నదని అన్నారు. రాజ్యాంగ పరిరక్షణ కోసం, ప్రజల తరఫున నిరంతరాయంగా పనిచేసిన పౌర సంఘాల నాయకులకు జిల్లా కమిటీ కృతజ్ఞతాభివందనాలు తెలియజేస్తున్నదని వివరించారు. లౌకికత్వ పరిరక్షణ కోసం ఎన్నికల్లో పనిచేసిన వివిధ ప్రజాసంఘాలు ప్రత్యేకించి జర్నలిస్టులకు ధన్యవాదాలు తెలిపారు. ఎన్నికల్లో తీర్పు ఎలా ఉన్నప్పటికీ జిల్లా ప్రజల తరఫున సిపిఎం నిరంతరాయంగా నిలబడి భవిష్యత్తులో కూడా పోరాడుతుందని హామీ ఇచ్చారు.

# మదనపల్లి లో ఎన్డిఏ కూటమి విజయం ఖాయం.

## ఎమ్మెల్యే గా షాజహాన్ బాషా గెలుస్తారు.
## టిడిపి నాయకుల దీమా.



మదనపల్లె మే 14, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) : అన్నమయ్య జిల్లా, మదనపల్లి నియోజకవర్గం ఉమ్మడి పార్టీల కుటమి అభ్యర్థి షాజహాన్ బాషా భారీ మెజారిటీతో విజయం సాధించడం ఖాయమని తెలుగుదేశం పార్టీ సాంస్కృతిక కళల విభాగం జిల్లా అధ్యక్షులు ద్యాన్స్ రెడ్డెప్ప,టిడిపి పట్టణ ఉపాధ్యక్షులు యర్రబల్లి వెంకటరమణారెడ్డి,పాల ఏకిరి సాధికార సమితి రాష్ట్ర డైరెక్టర్ రాష్ట్ర నాయకులు రాగినేని రఘుపతి నాయుడులు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా మంగళవారం వారు మాట్లాడుతూ సోమవారం మదనపల్లి నియోజకవర్గంలో జరిగిన ఎన్నికలు ఏకపక్షంగా సాగాయన్నారు. నిరుద్యోగులు, మహిళలు, రైతులు పెద్దసంఖ్యలో సైకిల్ గుర్తుకు ఓటు వేశారన్నారు. ముఖ్యంగా ఒకటి,రెండు వార్డులలో ఓటర్లు అధికార పార్టీ ప్రలోభాలకు లోనుకాకుండా తెలుగుదేశం పార్టీకి గంపగుత్తగా ఓట్లు వేయడం శుభసూచక మన్నారు. ఈ వార్డుల్లో కూలీలు, చేనేత కార్మికులు, భవన నిర్మాణ కార్మికులు మరియు చేతి వృత్తులు వారు అధిక సంఖ్యలో జీవిస్తున్నారని తెలిపారు. వైకాపా పాలనతో వారి జీవన విధానం దుర్భరంగా మారిందన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చి, చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితేనే తమ బ్రతుకులకు భరోసా లభిస్తుందని గ్రహించిన వారు ఉమ్మడి అభ్యర్థులకు ఓట్లు వేయడం మార్పుకు నిదర్శనమన్నారు. ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి షాజహాన్ బాషా,ఎంపీ అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డిల గెలుపు ఖాయమని వారు వెల్లడించారు. అదేవిధంగా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించు కున్న ఓటర్లకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేసు కుంటున్నామన్నారు.

15.05_Thur-Tharanam 1-8.qxd 5/14/2024 8:36 PM Page 4



# ఇలాగైతే రోగాలు రావా..



నెల్లూరు మే 14(తరణం బ్యూరో )వైకాపా అధికారంలోకి వచ్చి అయిదేళ్లు పూర్తయింది. కానీమురుగు సమస్య తీరలేదు. సైదాపురం మండలంలోపాలూరు లో డ్రైనేజీ వ్యవస్థ అధ్వానంగా ఉంది. వీధుల్లోకిమురుగు నీరు ప్రవహిస్తోంది. గ్రామంలో మెయిన్ రోడ్డు పక్కన పలు చోట్ల ఐదేళ్ల నుంచిదుర్గంధం, దోమలతో సతమతమవుతున్నా పట్టించుకోవడంలేదని స్థానికులు వాపోతున్నారు. అధికారులకు విన్నవించినా పట్టించుకోలేదని ఆవేదన చెందుతున్నారు. గ్రామస్తులు ఇంకనైనా సైడ్ కాలువలు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# తిరిగి అధికారం వైసీపీ దే.

## వైసిపి అభ్యర్థుల విజయం తధ్యం .
## కమలాపురం ఎమ్మెల్యే పి. రవీంద్రనాథ్ రెడ్డి.

కమలాపురం, మే 14(తరణం విలేకరి)రాష్ట్రంలోవైసిపివిజయం తధ్యమని కమలాపురం ఎమ్మెల్యే పి. రవీంద్రనాథ్ రెడ్డి స్పష్టం చేశారు..మంగళవారము కమలాపురంలోని వైఎస్ఆర్సిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎండ వేడిమిని, తాకిడిని తట్టుకొని ఓటింగ్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలిపారు. సీఎం జగన్మోహన్ రెడ్డి ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ చుక్కల భూములకు, వారసత్వ భూములకు, ప్రజలకు చక్కటి పరిష్కారం లభిస్తుందని అనే ఉద్దేశంతో దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం పెట్టినటువంటి పథకం అని ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి అన్నారు కమలాపురంలో వైఎస్ఆర్సిపి మెజార్టీతో గెలుస్తుందని ఆయన అన్నారు.. అనం తరం రాష్ట్ర పరిశ్రమల అడ్వైజర్ రాజోలు వీరారెడ్డి మాట్లాడుతూ జగన్ ప్రజలపై ఉంచుకున్న నమ్మకాన్ని వమ్ము కాలేదని ఆయన అన్నారు. వెలువడే ఫలితాల్లో వైసిపి మరోసారి ప్రభంజనం సృష్టించబోతుం దన్నారు. నియోజకవర్గ వైసిపి నాయకులు కాశీభట్ల సత్య సాయినాథ్ శర్మ మా ట్లాడుతూ జరిగిన ఎన్నికల్లో రాష్ట్రంలో వైసిపి విజయంతో పాటు కమలాపురంలో - రవీంద్రనాథ్ రెడ్డి మూడోసారి విజయం సాధించబోతున్నారని, మంత్రి పదవి పొంది నియోజకవర్గాన్ని రాష్ట్రస్థాయిలో ఆదర్శవంతమైనటువంటి నియోజకవర్గంగా తీర్చిదిద్దాలని కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉండాలని ఆయన అన్నారు. ఎన్నికలలో ప్రతి ఒక్క నాయకులు కార్యకర్త కష్టపడి పనిచేసినరని వారి కృషి ఫలితమే వైసీపీ విజయమని అన్నారు. తర్వాత ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విజయాన్ని ఎవరు ఆపలేరని జగన్ ముఖ్యమంత్రిగా ప్రమాణం స్వీకారం చేస్తారని అన్నారు సమావేశంలో పార్టీ మండల అధ్యక్షులు ఉత్తమా రెడ్డి, డిసిసిబి వైస్ చైర్మన్ సుబ్బారెడ్డి, జెడ్పి మెంబర్ సుమిత్ర రాజశేఖర్ రెడ్డి, నగర పంచాయతీ వైస్ చైర్మన్లు మారుజోల్ల శ్రీనివాసరెడ్డి, సాదిక్, రాష్ట్ర మైనార్టీ కమిషన్ మెంబర్ హిదాయతుల్ల, రాజుపాలెం జగన్, పైడేల లక్ష్మీనారాయణ రెడ్డి రమణ శ్రీరాం, ఈడిగ పల్లె మనోహర్ రెడ్డి, నాగేంద్ర యాదవ్ వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాదంలో బెటాలియన్ కానిస్టేబుల్ కు గాయాలు





సిద్ధవటం మే 14(పత్తి శ్రీనివాసులు తరణం విలేఖరి) రోడ్డు ప్రమాదంలో బెటాలియన్ కానిస్టేబుల్ కలాం బాషా పి.సీ 282 కు గాయాలయ్యాయి. ఈ మేరకు వివరాలిలావున్నాయి. మండలంలోని భాకరాపేట సమీపంలో ఉన్న 11వ ఏపీఎస్పీ బెటాలియన్ ఏజి -1 గార్డ్ రూమ్ ఎదురుగా ఉన్న హెూటల్ లో సంగటి తీసుకుని మళ్లీ బెటాలియన్ లోకి వెళ్లేందుకు ద్విచక్ర వాహనంలో రోడ్డు క్రాస్ చేస్తుండగా రాంగ్ రూట్ లో వచ్చిన మారుతీ ఓమిని వ్యాను కానిస్టేబుల్ ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనాన్ని ఢీ కొంది. ఈ ప్రమాదంలో గాయపడ్డ కానిస్టేబుల్ ను చికిత్స నిమిత్తం బెటాలియన్ పోలీసులు పోలీస్ సంక్షేమ విభాగం అంబులెన్సులో చికిత్స నిమిత్తం కడప కు తరలించారు.

# ఓటింగ్ శాతం పెరగడం టిడిపి గెలుపునకు మలుపు.

## రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్.

మదనపల్లె మే 14, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) : ఏపీలో భారీ ఓటింగ్ నమోదు కావడం టిడిపి గెలుపునకు మలుపని జూన్ 4వ తేదీ తరువాత రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు నేతృత్వంలో ఉమ్మడి ప్రభుత్వం ఏర్పాటు ఖాయమని టిడిపి రాజంపేట పార్లమెంటు అధికార ప్రతినిధి ఆర్.జే.వెంకటేష్ ధీమా వ్యక్తం చేశారు. మంగళవారం నిమ్మనపల్లి సర్కిల్ నందు గల తెదేపా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో క్రిష్టియన్ సెల్ అధ్యక్షులు దేవా రమేష్, సీనియర్ నాయకులు రాజన్న, అన్వర్ బాష, నరసింహులు, లోకేష్, సోమశేఖర్, సుధాకర్ తదితరులతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్.జే.వెంకటేష్ మాట్లాడుతూ రాజంపేట పార్లమెంటు అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి, మదనపల్లె అసెంబ్లీ అభ్యర్థి షాజహాన్ బాషా అత్యధిక మెజారిటీతో గెలవడం ఖాయమన్నారు. వైసిపి వారి దౌర్జన్యాలు ఎదుర్కొని ప్రజలు స్వచ్ఛందంగా ఓటింగులో పాల్గొనడం దుష్ట ప్రభుత్వాన్ని సాగనంపడానికేనన్నారు. అర్ధరాత్రి వరకు పోలింగ్ కేంద్రాల వద్ద వుండి ఓటు వేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తిని నింపిందన్నారు. వల్లభనేని వంశీ, తెనాలి ఎమ్మెల్యే అన్నబత్తుల కుమార్ లాంటి వాళ్లను సామాన్య ప్రజలు ఎదిరించడం వైసిపి ప్రభుత్వంపై వున్న వ్యతిరేకతకు నిదర్శనమన్నారు. మద్యాహ్నం పోలింగ్ సమయానికే నగరిలో రోజా తనకు సొంత పార్టీ వారే ఓడించడానికి ప్రయత్నం చేస్తున్నారని చెప్పడం ప్రజా వ్యతిరేకతకు కారణమని వివరించారు. రాజంపేట పార్లమెంటులో అత్యధిక మెజారిటీతో కిరణ్ కుమార్ రెడ్డి గెలుస్తారని, వైసిపి వారే భారీగా క్రాస్ ఓటింగ్ చేయడం తమ దృష్టికి వచ్చిందన్నారు.మదనపల్లె అసెంబ్లీలో షాజహాన్ బాషా గెలుపు తథ్యమన్నారు. జూన్ 4 తరువాత ఎన్.డి.ఎ కూటమి ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు ప్రమాణ స్వీకారం చేయడంతో అన్ని రంగాల్లో ఏపీ ముందంజ వేస్తుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పెరిగిన ఓటింగ్ ద్వారా నిరుద్యోగులు, యువత ప్రభుత్వంపై కసి తీర్చుకున్నారన్నారు.




# వైకుంఠ వెంకటేశ్వర స్వామి సన్నిధిలో సంప్రోక్షణ పూజా హెూమాలు



(గాజువాక.మే14,తరణం ప్రతినిధి)జీవీఎంసీ పరిధి 65 వ వార్డు బాంబే కాలనీ శ్రీశ్రీశ్రీ వెంకటేశ్వర స్వామి వారి విగ్రహ ప్రతిష్ట జరిగిన మండల దీక్ష పూర్తయిన సందర్భంగా స్వామివారి సంప్రోక్షణ మరియు 108 కలాసాలతో అభిషేకాల చేసి ప్రత్యేక హెూమములు ఆలయ ధర్మకర్త మంత్రి మంజుల ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ వరాహ లక్ష్మీ నరసింహస్వామి ఆలయ ట్రస్ట్ బోర్డ్ మెంబర్ దొడ్డి రమణ నేతృత్వంలో మామిడి తోట వెంకటేశ్వర స్వామి ఆలయ అర్చకులు రమణానంద స్వామి వారి చేతుల విధిగా ప్రత్యేక హెూమాలు అర్చనలు ప్రత్యేక పూజా కార్యక్రమం జరిపించడం జరిగినది. వికాస్ నగర్ రామాలయం నుండి వాంబే కాలనీ వెంకటేశ్వర స్వామి సన్నిధి వరకు కలశాలతో ఊరేగింపుగా వచ్చి స్వామివారికి అభిషేకాలు నిర్వహించారు.అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.ఈ యొక్క కార్యక్రమంలో విల్లూరి శ్రీనివాసరావు దంపతులు, మిత్తనీ అప్పల రెడ్డి దంపతులు, పెంటకోట వెంకట నాగేశ్వరరావు దంపతులు , గొల్లపల్లి రాంబాబు,గోవింద్, పండురి రామారావు,గోవింద్, పండూరి సత్యవతి, గొరుసు రామలక్ష్మి, తిప్పల స్వాతి, పప్పుల పుష్ప,బొబ్బిలి స్వాతి,పద్మ, రత్నం, చిన్నమ్మలు,పద్మ,శరగడంసావిత్రి, లక్ష్మి, నాగమణి, వరలక్ష్మి,కవిత, అరుణ, సరోజినీ ,వరలక్ష్మి , బాధి లక్ష్మ,వెంకటలక్ష్మి , కనక లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి పోలింగ్ సరళి పరిశీలించిన కలెక్టర్






నెల్లూరు మే 14(తరణం బ్యూరో )జిల్లా వ్యాప్తంగా 2470 పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ ప్రక్రియ కొనసాగగా, వెబ్ కాస్టింగ్ ద్వారా నెల్లూరు మున్సిపల్ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి పోలింగ్ సరళిని కలెక్టర్ పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లో నెలకొన్న చిన్న చిన్న సమస్యలను అధికారులతో మాట్లాడి వెంటనే పరిష్కరించారు. సాయంత్రం వరకు కూడా కమాండ్ కంట్రోల్ సెంటర్ లోనే పోలింగ్ సరళిని కలెక్టర్ పరిశీలించి, ఎప్పటికప్పుడు అధికారులకు తగు సూచనలు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా జరిగిందని, అక్కడక్కడ మాక్ పోలింగ్ సమయంలో ఈవీఎంలు మొరాయించగా, సకాలంలో ఇబ్బందులు పరిష్కరించి పోలింగ్ ప్రారంభించినట్లు కలెక్టర్ చెప్పారు. సాయంత్రం 6 గంటల లోగా పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించినట్లు కలెక్టర్ చెప్పారు.

# రాజంపేటలో గతం కంటే తగ్గిన పోలింగ్ శాతం

రాజంపేట. మే 14 (తరణం ప్రతినిధి)రాజంపేట నియోజకవర్గంలో 2019 సార్వత్రిక ఎన్నికల కంటే ప్రస్తుతం 3.4 శాతం పోలింగ్ తగ్గినట్లు గణాంకాలు చెబుతున్నాయి. నియోజకవర్గంలో మొత్తం ఆరు మండల కేంద్రాలు ఉండగా సిద్దవటంలో మొత్తం ఓటర్లు 31,117 ఉండగా ఇందులో మహిళా ఓటర్లు 15,814, పురుష ఓటర్లు 15,303 ఉన్నారు. అలాగే ఒంటిమిట్టలో 12,373 మంది మహిళా ఓటర్లు, 11,830 మంది పురుష ఓటర్లు, ఇతరులు ఒక ఓటరుతో కలిపి మొత్తం 24,204 మంది ఓటర్లు ఉన్నారు. నందలూరు మండలంలో14,555 మంది మహిళా ఓటర్లు, 13,629 మంది పురుష ఓటర్లు, ఇతరులు 2 ఓట్లుతో కలిపి మొత్తం 28,186 మంది ఓటర్లు ఉన్నారు. రాజంపేట మండలంలో 42,443 మంది మహిళా ఓటర్లు, 39,883 మంది పురుష ఓటర్లు, ఇతరులు 7 మందితో కలిపి 82,333 మంది ఓటర్లు ఉన్నారు. వీరబల్లి మండలంలో 14,066 మంది మహిళా ఓటర్లు, 13680 మంది పురుష ఓటర్లుతో కలిపి 27,746 మంది ఓటర్లు ఉన్నారు. టీ.సుండుపల్లి మండలంలో 22,173 మంది మహిళా ఓటర్లు, 21,269 మంది పురుష ఓటర్లుతో కలిపి మొత్తం 43,442 మంది ఓటర్లు ఉన్నారు. నియోజకవర్గం వ్యాప్తంగా 1,21,424 మంది మహిళా ఓటర్లు, 1,15,594 మంది పురుష ఓటర్లు, ఇతరులు 10 ఓట్లుతో కలిపి 2,37,028 మంది ఓటర్లు ఉండగా ఇందులో 1,83,442 ఓట్లు పోలయ్యాయని, 95,652 మంది మహిళా ఓటర్లు, 87,790 మంది పురుష ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకున్నట్లు ఆర్.ఓ మోహన్ రావు తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ లో 2,211 ఓట్లు పోలయ్యాయన్నారు. 2019 లో 80.39 శాతం పోలవ్వగా 2024 లో 76.99 శాతం పోలింగ్ జరిగిందని, గతంతో పోల్చితే 3.4 శాతం పోలింగ్ తగ్గిందని తెలిపారు. కౌంటింగ్ తేదీ నాటికి సర్వీస్ ఓటర్లు అదనంగా ఉంటారని జూన్ రెండు నాటికి పోలింగ్ శాతం స్వల్పంగా పెరిగే అవకాశం ఉందన్నారు.

# ఓటు హక్కు వినియోగించుకున్న చందానగర్‌కాంగ్రెస్ యువ నాయకుడు..మిర్యాల ప్రీతం కుటుంబం



శేరిలింగంపల్లి, మే 14 (తరణం ప్రతినిధి):శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని చందానగర్ కాంగ్రెస్ యూత్ నాయకుడు మిర్యాల ప్రీతం తమ కుటుంబతో కలిసి చందానగర్ లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కును వినియోగించు కున్నారు. ఈ సందర్భంగా మిర్యాల ప్రీతం మాట్లాడుతూ..చందానగర్ పరిధిలోని ఓటర్లు అందరు తమ విలువైన ఓటు హక్కును సద్వినియోగం చేసుకొని ప్రజాస్వామ్యం పరిరక్షణకు పాటు పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మిర్యాల కుటుంబం, తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కును వినియోగించుకున్న కార్పొరేటర్..మంజుల రఘునాథ రెడ్డి కుటుంబం



శేరిలింగంపల్లి, మే 14 (తరణం ప్రతినిధి):శేరిలింగంపల్లి నియోజకవర్గం పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా సోమవారం చందానగర్ డివిజన్ పరిధిలోని రెడ్డికాలనీలో గల పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కును వినియోగించుకున్న చందానగర్ డివిజన్ కార్పొరేటర్ మంజుల రఘునాథ్రెడ్డి, బీఆర్ఎస్ చందానగర్ డివిజన్ అధ్యక్షుడు రఘునాథ్ రెడ్డి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..చందానగర్ పరిధిలోని ఓటర్లు అందరు తమ విలువైన ఓటు హక్కును సద్వినియోగం చేసుకొని ప్రజాస్వామ్యం పరిరక్షణకు పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కుటుంబం, తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో కీలక పరిణామం.

## .కవిత జ్యుడీషియల్ రిమాండ్ పొడిగింపు



శేరిలింగంపల్లి, మే 14 (తరణం ప్రతినిధి):ఢిల్లీ లిక్కర్ స్కాంలో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఎమ్మెల్సీ కవితపై ఈడీ దాఖలు చేసిన చార్జిషీట్ ను పరిగణలోకి తీసుకోవడంపై నేడు ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు విచారణ చేపట్టింది. ఈ క్రమంలోనే కేసుకు సంబంధించి 8 వేల పేజీల సప్లిమెంటరీ చార్జిషీట్ ను ఈడీ అధికారులు కోర్టుకు సమర్పించారు. ఇరు పక్షాల వాదనలు విన్న కోర్టు కవిత జ్యుడీషియల్ రిమాండ్ ను ఈ నెల 20 వరకు పొడిగిస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేసింది. అయితే, కవితను ఈ సారి ఈడీ అధికారులు నేరుగా కోర్టుకు తీసుకురాకుండా వర్చువల్ విచారణకు హాజరుపరిచారు. అదేవిధంగా కవిత చార్జ్ షీట్ పరిగణలోకి తీసుకోవడంపై విచారణను ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు మే20 కి వాయిదా వేసింది. కాగా, ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో సీబీఐ, ఈడీ తనపై నమోదు చేసిన కేసుల్లో బెయిల్ మంజూరు చేయాలని కవిత దాఖలు చేసిన బెయిల్ పిటిషన్ లను రౌస్ అవెన్యూ కోర్టు ఈ నెల 6న కొట్టివేసింది. తెలంగాణ సార్వత్రిక ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ స్టార్ క్యాంపెయినర్ లలో కవిత ఒక్కరని ఈ అంశాన్ని పరిగణ లోకి తీసుకోవాలని కవిత తరపు లాయర్లు కోర్టును కోరారు. అదేవిధంగా, మహిళగా పీఎంఎల్ఏ సెక్షన్-45 ప్రకారం బెయిల్ పొందే అర్హత ఆమెకు ఉందని బెయిల్ ఇవ్వాలని కోరారు. కానీ, దర్యాప్తు సంస్థ అధి కారులు మాత్రం ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో కవితకు బెయిల్ ఇస్తే ఆమె సాక్ష్యులను ప్రభావితం చేస్తారని ఈ కేసులో ఆమె కీలక పాత్ర అని కోర్టుకు తెలిపారు. ఇరువైపుల వాదనలు విన్న రౌస్ అవెన్యూ కోర్టు కవితకు బెయిల్ ను తిరస్కరించింది.

# బీఆర్ఎస్ పార్టీ చేవెళ్ల ఎంపీ అభ్యర్థి గెలుపు కోసం శ్రమించిన నాయకులకు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపిన..మాజీ కార్పొరేటర్ సాయిబాబా



శేరిలింగంపల్లి, మే 14 (తరణం ప్రతినిధి):శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలకు, ఓటు హక్కు వినియోగించుకున్న ఓటరు మహాశయులకు బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులకు, పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, పార్టీ అభిమానులకు, శ్రేయా భిలాషులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేసిన గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా. ఈ సందర్భంగా సాయిబాబా మాట్లాడుతూ.. పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా గత కొన్ని రోజులుగా బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ గెలుపుకై ప్రచారం చేసి, అహర్నిశలు పార్టీకీ సేవలందించి, నిర్విరామంగా పనిచేసి, జ్ఞానేశ్వర్ ముదిరాజ్ గెలుపుకు సహకరించిన కార్పొరేటర్ లకు, బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులకు, బూత్ ఇంచార్జిలకు, బూత్ కమిటి సబ్యులకు, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు, బిఆర్ఎస్ పార్టీ కుటుంబసభ్యులకు పేరు పేరునా ధన్యవాదములు తెలియచేసారు. కాసాని జ్ఞానేశ్వర్ గెలుపు కోసం ఎంతో శ్రమించిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సేవలు వెలకట్టలేనివి, ప్రజా క్షేత్రంలో ప్రత్యక్షంగా ప్రజలతో సంబంధం కలిగి ఉండి, అంకితభావంతో మీరు పడిన కష్టం, తపన నాతో పాటు అందరికీ స్ఫూర్తిదాయకం అని మాజీ కార్పొరేటర్ లకు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలియచేసారు.

# సజావుగా ఎన్నికలు పోలీస్ సిబ్బంది,అధికారులను ప్రశంసించిన ఎస్పీ డాక్టర్ జానకి షర్మిల





నిర్మల్ మే 14(తరణం బ్యూరో ) అదిలాబాద్ పార్లమెంట్ స్థానానికి సోమవారం జరిగిన ఎన్నికలు ప్రశాంతంగా జరగడం పట్ల నిర్మల్ జిల్లా ఎస్పీ డాక్టర్ జానకి షర్మిల సంతోషం వ్యక్తం చేశారు నిర్మల్ జిల్లాలోని ఖానాపూర్ ముధోల్ నిర్మల్ నియోజకవర్గాల్లో పోలీస్ సిబ్బంది అధికారుల పనితీరు పట్ల ప్రశంసించారు సమస్యాత్మక పోలీస్ కేంద్రాల్లో అదనపు ఆర్మీ బలగాలను మోహరించి శాంతియుతంగా ఎన్నికలు జరిగేలా చర్యలు తీసుకున్న పోలీస్ బాధ్యతలను అభినందించారు ఓటర్లు సైతం ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకున్నారని ఎస్పీ జానకి షర్మిల అన్నారు ఆదివారం నుండి సోమవారం రాత్రి వరకు ఓటింగ్ ఈవీఎం బాక్సు స్ట్రాంగ్ రూములకు చేరేవరకు రెండు రోజుల పోలీసుల శ్రమ, వివిధ శాఖల పోలింగ్ నిర్వహించే అధికారుల సహకారం మరువలేనిదని ఎస్పీ జానకి అన్నారు మొత్తానికి నిర్మల్ జిల్లాలో ప్రశాంతంగా ఎన్నికలు ముగియడం పట్ల పోలీస్ యంత్రాంగం తో పాటు విధులు నిర్వహించిన పోలింగ్ అధికారులు తదితర సిబ్బంది ఊపిరి పీల్చుకున్నారు

# ఓటు హక్కును వినియోగించుకున్న..భేరి రామచందర్ యాదవ్





శేరిలింగంపల్లి, మే 14 (తరణం ప్రతినిధి):పూడూరు మండలం మిట్ట కంకల్ గ్రామ పంచాయతీలో ప్రైమరీ స్కూల్లో బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్ తమ కుటుంబ సభ్యులతో సహా ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..దేశవ్యాప్తంగా ప్రతి పౌరుడు తన ఓటు హక్కును వినియోగించుకొని సరైన వ్యక్తిని ఎన్నుకోవాలని అన్నారు. ఓటు గెలుపోటమి కాదు భవిష్యత్తు బాట అని అన్నారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లిలో 41.63 శాతం ఓటింగ్



శేరిలింగంపల్లి, మే 14 (తరణం ప్రతినిధి):శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని నల్లండ్లలో శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జగదీశ్వర్ గౌడ్, హఫీజ్ పేట కార్పొరేటర్ పూజిత జగదీశ్వర్ గౌడ్లు తమ ఓటు హక్కును వినియో గించుకున్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం లో 41.70 శాతం పోలింగ్ నమోదు జరిగినదని అధికారులు తెలిపారు. మండలంలోని అన్ని భూతలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ అధికారులు, ప్రజాప్రతినిధులు సహకరించిన్నట్లు అధికారులు తెలిపారు. శేరిలింగంపల్లి పార్లమెంట్ ఎన్నికలు సజావుగా కొనసాగిన్నట్లు వారు పేర్కొన్నారు.

# రెండు చోట్ల ఓట్లేసిన వ్యక్తులపై చర్య తీసుకోవాలి ఎమ్మార్వో కు గ్రామస్తుల ఫిర్యాదు



ఖానాపూర్ మే 14(తరణం బ్యూరో ) సోమవారం జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలంలోని సూర్జా పూర్,మేడంపల్లి గ్రామాల్లో రెండు చోట్ల అక్రమంగా ఓటేసిన మాజీ సర్పంచ్ అంగోత్ సునీత, ఆమె భర్త లింబాజిల పై చట్టరిత్య చర్యలు తీసుకోవాలని ఖానాపూర్ ఎమ్మార్వో కార్యాలయంలో సూర్జా పూర్ గ్రామస్తులు ఫిర్యాదు చేశారు సోమవారం ఓటేసిన చోట్లలో ఎన్ని ఎన్నికలు నిర్వహిస్తున్నఅధికారులకు ఫిర్యాదు చేశామని అన్నారు బూత్ నెంబర్ 247 మరో బూతు 249 లలో భార్యాభర్తలు ఇరువురు సుజాపూర్ మేడమ్ పల్లి లలో ఓట్ల సీరియల్ నెంబర్ 1000,1001,186,212, ఐడి నెంబర్ ఐ టి ఎన్ 2434736,24335780, ఐ టి ఎన్ 00 44784 హెచ్ వై ఎన్ 2402360 నంబర్ లతో రెండు గ్రామపంచాయతీలో దొంగ ఓట్లు వేసి ఎలక్షన్ కమిషన్ మోసం చేసిన వ్యక్తులపై చట్టరిత చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు ఈ మేరకు స్థానిక పోలీస్ స్టేషన్లో సైతం ఫిర్యాదు చేసినట్లు గ్రామస్తులు మల్లేష్ బానో వత్ దానోజీ,రవి లక్ష్మణ్ శివలాల్ రంజిత్ సురేందర్ విలాస్ లు ఫిర్యాదు చేశారు వీర్థో తో పాటు స్థానిక జెడ్పిటిసి నాయకులు ఆకుల వెంకగౌడ్ ఎంపీ టిసి జంగలి శంకర్ ధోనికేని దయానంద్ గాజుల గంగన్న శంకర్ తదితరులు పాల్గొన్నారు

15.05_Thur-Tharanam 1-8.qxd 5/14/2024 8:36 PM Page 6



# ఈ వి యం స్ట్రాంగ్ రూమ్స్ పరిశీలించిన ఎన్నికల అధికారి.

## కలెక్టర్ ఆశిష్ సంగవాన్



నిర్మల్ మే 14(తరణం బ్యూరో ) పార్లమెంట్ ఎన్నికల అనంతరం సోమవారం రాత్రి నిర్మల్ ఎన్ టి ఆర్ స్టేడియం లోని రీసెప్షన్ సెంటర్, ఈ వి ఎం స్ట్రాంగ్ రూమ్ ను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేసిన జిల్లా ఎన్నికల అధికారి ఆశీష్ సాంగ్వాన్, పాల్గొన్న అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, ఆర్డీఓ రత్నా కళ్యాణి, తదితరులు. సీజ్ చేసిన ఈవీఎం బ్యాలెట్ బాక్స్ లను బందోబస్తు మధ్య కౌంటింగ్ వరకు భద్రపరచాలని అధికారులను ఆదేశించారు

# ఆదిలాబాద్ పార్లమెంట్లో12లక్షల 21 వేల 563ఓట్ల పోలింగ్



నిర్మల్ మే 14(తరణం బ్యూరో ) ఇటీవల జరిగిన అదిలాబాద్ పార్లమెంటు ఎన్నికల్లో 16 లక్షల 50వేల 175 ఓట్లు కాగా 12 లక్షల 21 వేల 563 ఓట్లు పోలయ్యాయి 8లక్షల 4వేల 875 పురుషుల 8లక్షల 45వేల 213 స్త్రీలు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు మొత్తం పోల్ అయిన ఓట్లు 12లక్షల 31వేల 563 ఓట్లు పోలయ్యాయి అదిలాబాద్ పార్లమెంట్ స్థానంలోని 7 శాసనసభ నియోజకవర్గాల్లో పోలైన ఓట్లు నియోజకవర్గాల వారిగా చూసినట్లయితే, సిర్పూర్ నియోజకవర్గం లో మొత్తం ఓట్లు 2లక్షల29వేల 101 పోలైనవి 1లక్ష 63వేల 944,ఆసిఫాబాద్ 2లక్షల 27 ఏడు వేల 208కాగా 1లక్ష 71వేల 511పోలింగ్ ఖానాపూర్ లో మొత్తం 2లక్షల 24వేల 523 కాగా 1లక్ష 62వేల 101పోల్ అయ్యాయి అదిలాబాదులో 2లక్షల 45వేల 137కాగా 1లక్ష 81వేల 136 పోల్,బోత్ నియోజకవర్గంలో 2 లక్షల 11 వేల 313 కాగా 1 లక్ష 65 వేల 157 పోలింగ్ జరిగింది నిర్మల్ నియోజకవర్గం లో 2 లక్షల 58 వేల 314 కాగా 1లక్ష 85వేల 168 పోలోయినవి ముధోల్ నియోజకవర్గం లో రెండు లక్షల 54 వేల 579కాగా 1,లక్ష 92,వేల 546 పోలైనాయి ఈ విధంగా ఏడు నియోజకవర్గాల్లో పోలైన ఓట్లలో బిజెపి బి ఆర్ ఎస్ కాంగ్రెస్ పార్టీలో ఎన్ని ఓట్లు రాబట్టుకున్నారో ఆయా పార్టీలు నాయకులు కార్యకర్తలు సమీక్షించుకొని తమది గెలుపు అంటే తమది గెలుపు అని ఊహగానాల్లో ఉన్నారు

# తెలంగాణలో 12 స్థానాలు భాజపాకే:

## మాజీ మంత్రి డీకే అరుణ



మహబూబ్‌నగర్: మే 14. (తరణం బ్యూరో)లోక్‌సభ ఎన్నికల్లో తనను గెలిపించాలని ప్రజలు ముందే నిర్ణయానికి వచ్చారని మహబూబ్‌నగర్ లోక్‌సభ భాజపా అభ్యర్థి, మాజీ మంత్రి డీకే అరుణ అన్నారు.పోలింగ్ కేంద్రాలకు ఉదయం 7 గంటలకు ముందే కుటుంబాలతో కలిసి చేరుకున్నారని చెప్పారు. మహబూబ్‌నగర్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు.సీఎం రేవంత్‌రెడ్డి 8 సార్లు జిల్లాకు వచ్చి ప్రచారం చేసినా.. పలుచోట్ల కాంగ్రెస్ నేతలు యువతను భయపెట్టినా వారంతా భాజపా వైపే నిలిచారన్నారు. రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వ సహకారంతో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లామని చెప్పారు. యువతతో పాటు ఎస్సీ, ఎస్టీ, బీసీలు ఏకపక్షంగా అండగా నిలిచారన్నారు. మహబూబ్‌నగర్‌లో 2 -3 లక్షల మెజారిటీతో విజయం సాధిస్తున్నామని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 12 స్థానాల్లో భాజపా విజయం సాధించబోతోందన్నారు

# బీఆర్ఎస్ పార్టీ మెదక్ ఎంపీ అభ్యర్థి గెలుపు కోసం శ్రమించిన నాయకులకు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపిన..చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి

పఠాన్ చేరు, మే 14 (తరణం ప్రతినిధి):పఠాన్ చేరు నియోజకవర్గ ప్రజలకు, ప్రత్యేకంగా అమీన్ పూర్ ప్రజలకు, ఓటు హక్కు వినియోగించుకున్న ఓటరు మహాశయులకు బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులకు, పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, పార్టీ అభి మానులకు, శ్రేయాభిలాషులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేసిన అమీన్ పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా గత కొన్ని రోజులుగా బిఆర్ఎస్ పార్టీ మెదక్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి గెలుపుకై ప్రచారంచేసి, అహర్నిశలు పార్టీకీ సేవలందించి, నిర్విరామంగా పనిచేసి, వెంకట్ రాంరెడ్డి గెలుపుకు సహకరించిన కౌన్సిలర్ లకు, బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులకు, బూత్ ఇంచార్జిలకు, బూత్ కమిటి సబ్యులకు, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు, బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులకు పేరు పేరు నా ధన్యవాదములు తెలియచేసారు. మెదక్ ఎంపీ అభ్యర్థి వెంకట్ రాంరెడ్డి గెలుపు కోసం ఎంతో శ్రమించిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సేవలు వెలకట్టలేనివి, ప్రజా క్షేత్రంలో ప్రత్యక్షంగా ప్రజలతో సంబంధం కలిగి ఉండి, అంకితభావంతో మీరు పడిన కష్టం, తపన నాతో పాటు అందరికీ స్ఫూర్తిదాయకం అని మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, తుమ్మల రుష్వవంత్ రెడ్డి కార్యకర్తలకు ధన్యవాదాలు తెలియచేసారు.



# బీజేపీ మెదక్ ఎంపీ అభ్యర్థి రఘునందన్ రావు గెలుపు కోసం శ్రమించిన బిజెపి నాయకులకు ధన్యవాదాలు తెలిపిన..గోదావరి అంజిరెడ్డి

పఠాన్ చేరు, మే 14 (తరణం ప్రతినిధి):పఠాన్ చేరు నియోజకవర్గ ప్రజలకు, ప్రత్యేకంగా సంగారెడ్డి జిల్లా ప్రజలకు, ఓటు హక్కు వినియోగించుకున్న ఓటరు మహాశయులకు బిజేపీ కుటుంబ సభ్యులకు, పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, పార్టీ అభిమానులకు, శ్రేయాభిలాషులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేసిన బిజెపి సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు సి.అంజిరెడ్డి. ఈ సందర్భంగా అంజిరెడ్డి దంపతులు మాట్లాడుతూ.. పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా గత కొన్ని రోజులుగా బిజెపి మెదక్ ఎంపీ అభ్యర్థి రఘునందన్ రావు గెలుపుకై ప్రచారంచేసి, అహర్నిశలు బిజెపి పార్టీకీ సేవలందించి, నిర్విరామంగా పనిచేసి, రఘునందన్ రావు గెలుపు కొరకు సహకరించిన కౌన్సిలర్ లకు, మండలం అధ్యక్షులకు, బిజెపి ముఖ్య నాయకులకు, బూత్ ఇంచార్జిలకు, బూత్ కమిటి సబ్యులకు, బిజెపి కార్యకర్తలకు, బిజెపి కుటుంబ సభ్యులకు పేరు పేరు నా ధన్యవాదములు తెలియచేసారు. మెదక్ ఎంపీ అభ్యర్థి రఘునందన్ రావు గెలుపు కోసం ఎంతో శ్రమించిన బిజెపి కార్యకర్తల సేవలు వెలకట్టలేనివి, ప్రజా క్షేత్రంలో



ప్రత్యక్షంగా ప్రజలతో సంబంధం కలిగి ఉండి, అంకితభావంతో మీరు పడిన కష్టం, తపన మాతో పాటు అందరికీ స్ఫూర్తిదాయకం అని గోదావరి అంజిరెడ్డి దంపతులు కార్యకర్తలకు ధన్యవాదాలు తెలియచేసారు.

# ఎమ్మెల్యే జన్మదిన వేడుకల్లో పాల్గొన్న మంత్రి దామోదర్ రాజనర్సింహ.

అల్లాదుర్గంలి( తరణం విలేఖరి )మే 14.సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి జన్మదిన వేడుకల్లో రాష్ట్ర వైద్య ,ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖల మంత్రి దామోదర్ రాజనర్సింహ పాల్గొన్నారు. మంగళవారం నారాయణఖేడ్ నియోజకవర్గంలోని మనూరు మండలం బోరంచ గ్రామంలో ఉన్న పురాతన దేవాలయమైన ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రం శక్తి స్వరూపిణి నల్ల పోచమ్మ దేవాలయంలో ఎమ్మెల్యే సంజీవరెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ కార్యకర్తల మధ్య ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికిముఖ్య అతిథిగా హాజరైన మంత్రి దామోదర్ రాజనర్సింహ ముందుగా మహిమ గల తల్లిగా శక్తి స్వరూపిణి నల్ల పోచమ్మ దేవాలయాన్ని సందర్శించి తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ఆలయంలో మంత్రికి పూర్ణకుంభంతోఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ అందరినీ ఆదరించి చల్లంగా చూసే నల్ల పోచమ్మ తల్లి దీవెనలు ప్రజలందరిపై ఉ ఒడాలని ప్రజలందరూ సుఖశాంతులతో ఉండేలా దీవించాలని ఆయన కోరారు.



అనంతరం ఎమ్మెల్యే సంజీవరెడ్డి జన్మదిన వేడుకల్లో మంత్రి దామోదర్ రాజనర్సింహ పాల్గొని ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు.

# దిల్లీ మద్యం కేసులో ఆప్‌ను నిందితుల జాబితాలో చేరుస్తాం

## : ఈడీ

దిల్లీ: మే 14 (తరణం బ్యూరో)దిల్లీ మద్యం కుంభకోణం కేసులో ఆమ్‌ఆద్మీపార్టీ పేరును నిందితుల జాబితాలో చేర్చనున్నట్లు దిల్లీ హైకోర్టుకు ఈడీ వెల్లడించింది.

ఇదే జరిగితే.. ఈ దర్యాప్తు సంస్థ చరిత్రలో తొలిసారి ఓ జాతీయ పార్టీ పేరును నిందితులుగా ప్రస్తావించినట్లవుతుంది. ఆప్ నేత, దిల్లీ డిప్యూటీ సీఎం మనీశ్ సిసోదియా బెయిల్ పిటిషన్‌పై జరిగిన విచారణలో భాగంగా.. ఈ కేసులో అనుబంధ ఛార్జిషీట్ దాఖలు చేస్తామని, అందులో పార్టీ పేరు ఉంటుందని ఈడీ తెలిపింది.మద్యం కుంభకోణంలో ప్రధాన లబ్ధిదారు ఆమ్‌ఆద్మీ పార్టీ అయినప్పుడు.. ఆ పేరును నిందితుల జాబితాలో ఎందుకు చేర్చలేదని గతేడాది అక్టోబర్‌లో సుప్రీంకోర్టు (%ూబజూతీవవవ జశీబతీ%) ప్రశ్నించింది. ఆ నేపథ్యంలో ఈడీ దీనిపై కసరత్తు ప్రారంభించింది. దిల్లీ లిక్కర్ స్కామ్‌లో వివిధ వ్యక్తుల నుంచి అందిన రూ.100 కోట్ల ముడుపులను ఆప్.. 2022 గోవా అసెంబ్లీ ఎన్నికల ప్రచారానికి వినియోగించిందని ఈడీ ఆరోపించింది. తాజాగా సిసోదియా బెయిల్‌ను వ్యతిరేకిస్తూ.. అనుబంధ ఛార్జిషీట్ గురించి ప్రస్తావించింది.సీఎం ఇంట్లో ఎంపీపై దాడి: ఎవరీ బిభవ్ కుమార్..?సార్వత్రిక ఎన్నికలు పతాక స్థాయికి చేరిన వేళ దిల్లీ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ(ఆప్) జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్‌కు ఇటీవల సుప్రీంకోర్టులో భారీ ఊరట లభించిన సంగతి తెలిసిందే. ఒక జాతీయ పార్టీ అధినేతగా ఎన్నికల ప్రచారంలో పాల్గొనేందుకు వీలు కల్పిస్తూ జూన్ 1 వరకు బెయిల్ ఇచ్చింది. బయట



ఉన్నన్ని రోజులు ముఖ్యమంత్రి కార్యాలయం/సచివాలయానికి వెళ్లరాదని, అధికారిక దస్త్రాలపై సంతకాలు చేయరాదని ధర్మాసనం షరతు విధించింది. అయితే, లెఫ్టినెంట్ గవర్నర్ అనుమతి పొందాల్సిన అత్యవసర దస్త్రాలపై సంతకం చేయడానికి మాత్రం మినహాయింపు ఉంటుందని స్పష్టంచేసింది. ఈ కేసులో జైలుకెళ్లిన ఆప్ నేత సంజయ్‌సింగ్‌కు బెయిల్ లభించగా.. సిసోదియాకు మాత్రం ఇంతవరకు ఊరట దక్కలేదు

# పాస్ పోర్ట్ పోయాయి ....

## - దొరికితే సమాచారం ఇవ్వండి ...

బ్రహ్మంగారి మఠం, మే 14(తరణం విలేఖరి)మండల పరిధిలో ఉన్న చౌదరివారి పల్లె గ్రామం లోని లెక్కల రమణారెడ్డి కుమారుడు రమణారెడ్డికి చెందిన పాస్ పోర్ట్ మరిచిపోయి ప్రయాణంలో ఎక్కడో జారవిడిచాను. ఎవరికైనా దొరికితే అందులోని అడ్రస్ ప్రకారము అందించగలరని లెక్కల రమణారెడ్డి కోరుతున్నారు. గ్రామం నుండి కొంత పనుల నిమిత్తం బ్రహ్మంగారి మఠం బస్సులో వస్తుండగా సర్టిఫికెట్లు కలిగిన కవర్ తీసుకోకుండా బస్సు దిగడం జరిగిందని, ఎవరికైనా దొరికితే ఈ కింద కనపరిచిన ఫోన్ నెంబర్ కు సమాచారం ఇవ్వగలరని కోరుతున్నామన్నారు .

o917036165566

# ఆ బిల్లులను వెంటనే నిలిపివేయాలి..

## ఏపీ గవర్నర్‌కు చంద్రబాబు లేఖ



అమరావతి: మే 14. (తరణం బ్యూరో)ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్‌కు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంగళవారం ఓ లేఖ రాశారు.అపధర్మ(వైసీపీ) ప్రభుత్వం చివరి నిమిషంలో తన సొంత కాంట్రాక్టర్లకు నిబంధనలకు విరుద్ధంగా బిల్లులను విడుదల చేసేందుకు సిద్ధమైందని.. ఈ బిల్లులను తక్షణమే నిలిపివేయాలని లేఖలో చంద్రబాబు తెలిపారు. లబ్ధిదారులకు చెందాల్సిన నిధులను జగన్ సొంత కాంట్రాక్టర్లకు చెల్లిస్తున్నారని లేఖలో చంద్రబాబు పేర్కొన్నారు.లేఖలోని అంశాలు ఇవే:రాష్ట్ర ప్రభుత్వం సొంత కాంట్రాక్టర్లకు నిధులు విడుదల చేసేందుకు సిద్ధమైంది. నిబంధనలకు విరుద్ధంగా ఈ బిల్లుల విడుదల జరగబోతోంది.కొద్దిరోజుల క్రితం ఎన్నికల కోడ్ ప్రకటనకు ముందు బినామీ కాంట్రాక్టర్లకు, పెద్ద ఎత్తున కాంట్రాక్టర్లకు నిధులు విడుదల చేశార్నుకల కోడ్‌కు నెలల ముందు డీబీటీ పథకాలకు ముఖ్యమంత్రి అధికారికంగా బటన్ నొక్కినా గడువులోపు లబ్ధిదారుల ఖాతాల్లో డబ్బులు జమ కాలేదు. ఎన్నికల కోడ్‌కు ముందే బటన్ నొక్కిన పథకాలకు సంబంధించిన నిధులు ఎందుకు జమకాలేదో చెప్పాలని కూడా కేంద్ర ఎన్నికల సంఘం రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. అప్పులపైనే ఆధారపడి రోజువారీ రాష్ట్ర ప్రభుత్వం నడుస్తోందన్న విషయం మీకు తెలిసిందే.పభుత్వ నిర్వహణ కోసం భారత రిజర్వ్ బ్యాంకు, బ్యాంకుల నుంచి తరచూ ఓవర్ డ్రాఫ్ట్‌కు వెళ్లింది.దవీ విరమణ చేసిన ఉద్యోగులకు, పీఎఫ్, మెడికల్ రీయింబర్స్‌మెంట్ వంటి వాటిని కూడా చెల్లించకుండా ప్రభుత్వం బకాయిలు పెట్టింది. ఆరోగ్య శ్రీకి చెల్లించాల్సిన బకాయిలు చెల్లించకపోవడంతో సేవలు నిలిపేస్తామని ఆస్పత్రి యాజమాన్యాలు చెబుతున్నాయి. ఫైనాన్స్ కమిషన్ ద్వారా పంచాయతీ రాజ్‌కు చెందాల్సిన నిధులను సైతం ప్రభుత్వం దారి మళ్లించింది. రుణాలు కింద తెచ్చిన రూ.4 వేల కోట్లు, బాండ్ల ద్వారా రూ.7000 కోట్లు ప్రభుత్వం సమీకరించింది ఈ నిధులన్నీ ప్రభుత్వం ఉద్యోగులకు, పంచాయతీలకు, ఆరోగ్య శ్రీ కింద ఆస్పత్రులకు చెల్లించకుండా అనుకూల కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించేందుకు ప్రయత్నం చేస్తోంది. రాజకీయ స్వార్థం కోసం చేసే ఇలాంటి పనులతో రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై ప్రతికూల ప్రభావం పడే ప్రమాదం ఉంది. ప్రభుత్వ కుటిల యత్నాలను వెంటనే అరికట్టేందుకు సీఎం జగన్ బినామీ కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించకుండా మీరు ప్రభుత్వానికి ఆదేశాలు ఇవ్వాలి. లబ్ధిదారులకు మేలు చేసే డీబీటీ పథకాలకు నిధులు చెల్లించేలా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ఆదేశించాలి. ఏపీ గవర్నర్‌కు రాసిన లేఖను కేంద్ర ఎన్నికల సంఘం, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ప్రభుత్వ ఆర్థిక ముఖ్య కార్యదర్శికి కూడా చంద్రబాబు నాయుడు జత చేశారు.

# ప్రధాని మోడీ ఆస్తుల విలువ ఎంతంటే...!



వారణాసి మే 14 (తరణం బ్యూరో)ప్రధాని మోడీ ఆస్తుల విలువ ఎంతంటేవారణాసి నుంచి బీజేపీ ఎంపీ అభ్యర్థిగా ప్రధాని మోడీ మంగళవారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా దాఖలు చేసిన అఫిడవిట్‌లో ప్రధాని ఆస్తుల విలువ రూ.3.02 కోట్లు. 2019 సంవత్సరం కంటే ప్రస్తుత ఆస్తి విలువ రూ.50.70 లక్షలు పెరిగింది. ఎస్ బి ఐలో మోడీకిరూ.2,85,60,338ల ఫిక్స్‌డ్ డిపాజిట్ ఉంది. ప్రధాని మోడీకి సొంత ఇల్లు, కారు లేవు. ఇక మోడీ ఢిల్లీ యూనివర్సిటీ నుంచి బీఏ, గుజరాత్ యూనివర్సిటీలో ఎంఏ పూర్తి చేశారు.

# కడప అసెంబ్లీ ఎలక్షన్ ప్రశాంతంగా జరగడం సంతోషకరం

## ఓటు హక్కు వినియోగించుకున్న
## యువతీ, యువకులకు, కడప ప్రజలకు ధన్యవాదాలు
## టిడిపి జిల్లా అధ్యక్షుడు ఆర్. శ్రీనివాస్ రెడ్డి,
## అసెంబ్లీ అభ్యర్థి మాధవి రెడ్డి



కడపమే 14 (తరణం విలేకరి) సోమవారం జరిగిన ఎన్నికల్లో వైసిపి పార్టీ వారికి ఫలితమేమిటో పూర్తిగా అర్థం అయిపోయిందని, మేము ఓడిపోతామని తెలిసిపోయిందని టిడిపి జిల్లా అధ్యక్షుడు ఆర్. శ్రీనివాస్ రెడ్డి, అసెంబ్లీ అభ్యర్థి మాధవి రెడ్డిలు తెలిపారు. మంగళవారం తమ నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ అక్కడక్కడ చెదురు ముదురు సంఘటనలు తప్ప కడపలో ప్రశాంతంగా ఎన్నికలు జరగడం సంతోషకరమన్నారు. నిన్న మేము బూతుల పరిశీలించినకు పోయినప్పుడు కటిక వీధి దగ్గర ఉన్న బూతులు వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి అంజాద్ భాష మాట్లాడిన తీరు అభ్యంతరంగా ఉందన్నారు. ఎవరైనా మగాడు ఉంటే రండిరా అని సంబోధించడం చాలా హాస్యాస్పదంగా ఉందని నేను ఒక మహిళను నన్ను చూసి అలా మాట్లాడడం అంతేకాకుండా గౌస్ నగర్ లో టిడిపి కార్యకర్తల పై రాళ్లు విసిరడం ఇది చాలా దురదృష్టకరమన్నారు. సాయంత్రం 6 గంటల వరకు ప్రశాంతంగా జరిగిన ఓటింగ్ తర్వాత ఆరు గంటల తర్వాత అంజాద్ భాష వాళ్ళ మనసులో వచ్చి బూతుల్లో మిగిలిన దొంగ ఓట్లు వేసుకోవడానికి ప్రయత్నిస్తే మేము వెళ్లి అడ్డుకోవడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా కార్యకర్తలపై రోడ్డుపై ఉన్న రాళ్లు విసిరి మా వాళ్లకు దెబ్బలు కూడా తగలడం జరిగిందన్నారు. వారిని తర్వాత రాత్రి 12 గంటలకు ఆసుపత్రికి తీసుకుని వెళ్లడం జరిగిందని వారు తెలిపారు. పోలింగ్ విషయానికొస్తే పోలింగ్ ఆరు గంటల వరకు ప్రశాంతంగా జరిగిందని వారు తెలిపారు. అంతవరకు ప్రశాంతంగా జరిగిన పోలింగ్ అంజద్ భాష తమ్ముడు వచ్చి అక్కడక్కడ దొంగ ఓట్లు వేయాలని ఒక ప్రణాళికతో ముందుకు వచ్చి దొంగ ఓట్లు వేయాలని చూసారని వారు తెలిపారు వాళ్ల ఆటలను మా వాళ్ళు సాగనివ్వలేదు మేము మా వాళ్ళము సంయమనం పాటించి ప్రశాంతంగా ఓటింగ్ జరగాలని కడపలో ఎటువంటి ఎప్పుడు చరిత్రలో పునరావృతం కాకూడదనేసి మా ఉద్దేశం అని ఈ సందర్భంగా వారు తెలిపారు.సందర్భంగా మాధవిరెడ్డి మాట్లాడుతూ బిజెపి, జనసేన, టిడిపి నాయ కులకు, అభిమానులకు, సానుభూతిపరులకు అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. కడప జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ అంజాద్ భాషా తమ్ముడు చేసిన తీరు చాలా బాధాకరమని చాలా దురదృష్టకరమన్నారు. మా కార్యకర్తలకు సంయమనం పాటించమని చెప్పకుండా ఉండి ఉంటే ఏమి జరిగిందో వాళ్లకు కూడా తెలిసేదని తెలిపారు. కడపులో ఒక ప్రశాంతమైన వాతావరణంలో పోలింగ్ జరగాలని మా యొక్క ఉద్దేశమన్నారు. అంతేకాకుండా మాధవి రెడ్డి కడపలో అత్యధిక మెజార్టీతో గెలవడం ఖాయమని ఆయన తెలిపారు. అంతే కాకుండా రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి 130 నుంచి 140 సీట్లు గెలవబోతుందనో ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. అదేవిధంగా వారికి నమ్మకం కూడా ఉందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కడప జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి తో పాటు మాధవి రెడ్డి తో పాటు నిర్వాహక కార్యదర్శి గోవర్ధన్ రెడ్డి, నగర అధ్యక్షులు శివకొండ రెడ్డి, బీసీ నాయకులు రెడ్డయ్య జిలాని భాష, పెద్ద ఎత్తున టిడిపి కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు

# కడప అసెంబ్లీ నియోజవర్గం పరిధిలో 144 సెక్షన్

## కడప డి.ఎస్పీ ఎం.డి షరీఫ్



కడపమే 14 (తరణం క్రైమ్ రిపోర్టర్)కడప అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఈనెల 14 వ తేదీ ఉదయం నుండి జూన్ 6వ తారీకు వరకు జిల్లా డిస్ట్రిక్ట్ ఎలక్షన్ ఆఫీసర్ (జిల్లా కలెక్టర్) జారి చేసిన సెక్షన్ 144 అమలులో ఉంటుందని కడప డి.ఎస్పీ ఎం.డి షరీఫ్ ఒక ప్రకటన లో తెలిపారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభకు మరియు లోక్ సభకు సార్వత్రిక ఎన్నికలు - 2024 నేపథ్యంలో శాంతిభద్రతలను పరిరక్షించడానికి మరియు ఎన్నికల నిర్వహణలో అవాంఛనీయ సంఘటనలను నివారించడం కోసం కడప నియోజకవర్గం పరిధిలోని కౌంటింగ్ సెంటర్ గా గుర్తించిన మౌలానా అబ్దుల్ కలాం నేషనల్ ఉర్దూ యూనివర్సిటీ పరిసర ప్రాంతములో క్రింద తెలిపిన విధంగా సిర్ పిసి 1973 లోని సెక్షన్ 144 అమలులో ఉంటుందని తెలిపారు. 1. ఈ క్రింద తెలిపిన విషయాలపై మినహా ఇతర ఎటువంటి కార్యక్రమాలకు 05 లేదా అంతకంటే ఎక్కువ మంది గుమికూడడం సెక్షన్ 144 క్రింద నేరంగా పరిగణించబడుతుంది. 2. బహిరంగ సభలకు మరియు ఇతర ఎటువంటి ఎన్నికల ప్రచారానికైనా ముందస్తు అనుమతులు తప్పనిసరి. 3. బహిరంగ ప్రదేశాలలో పటాసులను కాల్చడం నిషిద్ధం.ఈ నియమ నిబంధనలు జూన్ 6 వరకు ఉంటాయని కడప డి.ఎస్పీ తెలిపారు. ఈ నియమ నిబంధనలు ఏ వ్యక్తి అయినా పాటించకపోతే ఐపిసి సెక్షన్ 188 కింద శిక్షార్హులు అవుతారని డి.ఎస్పీ ఎం.డి షరీఫ్ తెలిపారు.తదుపరి మే నెల ఒకటో తేదీ నుంచి 31 వ తేదీ వరకు కడప పోలీసు సబ్ డివిజన్ పరిధిలో సెక్షన్ 30 పోలీసు యాక్టు అమలులో ఉంటుందని కడప డీ.ఎస్పీ ఏం.డి. షరీఫ్ మంగళవారం ఒక ప్రకటన లో తెలిపారు. ఎలాంటి సభలు, సమావేశాలు, ర్యాలీలు, నిరసన కార్యక్రమాలు చేపట్టాల%శీ%టే 24 గంటల ముందు లిఖితపూర్వకంగా పోలీసు వారికి అర్జి ఇచ్చి వారి నుండి ముందస్తు అనుమతి తీసుకోవాలి. అలా కాని పక్షములో చట్టపరమైన చర్యలకు బాధ్యులు అవుతారని కడప డి.ఎస్పీ ఎం.డి షరీఫ్ తెలిపారు.

# ఏలూరు స్ట్రాంగ్ రూమ్ సందర్శించిన రాష్ట్ర ఎన్నికల సాధారణ పరిశీలకులు



ఏలూరు మే 14 ( తరణం ప్రతినిధి)ఏలూరు సీ.అర్.అర్ రెడ్డి ఇంజినీరింగ్ కాలేజీలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్ ను రాష్ట్ర ఎన్నికల సాధారణ పరిశీలకులు కృష్ణకాంత్ పాఠక్ , ఏలూరు జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ ,ఏలూరు జిల్లా ఎస్పీ డి మేరీ ప్రశాంతి . జాయింట్ కలెక్టర్ బి.లావణ్య వేణి, ఐ టిడి ఏ పిఓ యం.సూర్య తేజ ఆయా నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు సందర్శించారు.ఏలూరు ఎంపీ స్థానం, ఏలూరు, దెందులూరు, ఉంగుటూరు, చింతలపూడి, పోలవరం, నూజివీడు మరియు కైకలూరు అసెంబ్లీ స్థానాలు యొక్క ఈవీఎంలు ఏలూరు సి ఆర్ ఆర్ రెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో స్ట్రాంగ్ రూములలో భద్రపరిచారు . భద్రత విషయంలో రాజీ పడేది లేదు అని మూడంచల భద్రత నడుమ ఈవీఎంలు బాక్స్ లు భద్రత కొరకు పోలీసు ఏఆర్, ఏపీఎస్పీ , కేంద్ర సాయద దళాల ద్వారా జిల్లా యంత్రాంగం భద్రపరిచిందిార్వత్రిక ఎన్నికలు 2024 పోలింగ్ ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో పూర్తి కాగా, ఓటింగ్ అనంతరం బ్యాలెట్ బాక్స లను భద్రత పరిచిన సి ఆర్ ఆర్ రెడ్డి ఇంజనీరింగ్ కళాశాలను సందర్శించి అక్కడి ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ , సమీక్షించారు.సి ఆర్ ఆర్ రెడ్డి ఇంజనీరింగ్ కళాశాల వద్ద ఏర్పాటుచేసిన స్ట్రాంగ్ రూమ్ బందోబస్తు కొరకు వినియోగిస్తున్న సిబ్బంది యొక్క వివరాలు అడిగి తెలుసుకున్నారు.స్ట్రాంగ్ రూమ్ భద్రతాపరమైన అంశాలలో తీసుకొంటున్న అక్కడ వినియోగిస్తున్న సీసీ కెమెరాలను, పరిసర ప్రాంతాలను పరిశీలించి, పోలీస్ అధికారులకు బ్యాలెట్ బాక్స్ లు భద్రత విషయాలపై జిల్లా కలెక్టర్, ఎస్పీ పలు సూచనలు సలహాలు , ఆదేశాలు ఇచ్చారు. కౌంటింగ్ ప్రక్రియ పూర్తయ్యేంత వరకు 24/7 అప్రమత్తంగా ఉండాలని ఏ చిన్న అవాంఛనీయ సంఘటనలకు ఆస్కారం లేకుండా పటిష్టమైన భద్రతను కల్పించాలని అన్నారు. మూడంచెల పటిష్ట భద్రత నడుమ ఈవీఎంలకు రక్షణ కల్పిస్తున్న నేపథ్యంలో పోలీస్ అధికారులు అలసత్వం లేకుండా ఉద్యోగ నిర్వహణ చేయాలని జిల్లా ఎస్పీ తెలియ చేసినారు.జూన్ 4వ తేదీన ఏలూరు లోని సి.ఆర్.రెడ్డి ఇంజనీరింగ్ కాలేజ్ లో ఓట్ల లెక్కింపు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అధికారులకు తెలియ చేసినారు .జిల్లా ఎస్పీ తో పాటు స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ మల్లేశ్వరరావు ,ఏలూరు త్రీ టౌన్ ఇన్చార్జ్ ఇన్స్పెక్టర్ కె శ్రీనివాసరావు, ఏ.అర్ ఆర్ ఐ, పవన్ కుమార్ , ఇతర పోలీసు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు

# జగన్ విదేశాలకు వెళ్లేందుకు సీబీఐ కోర్టు అనుమతి




హైదరాబాద్: మే 14 (తరణం బ్యూరో) ఏపీ సీఎం జగన్ విదేశాలకు వెళ్లేందుకు సీబీఐ కోర్టు అనుమతి ఇచ్చింది. ఈనెల 16 నుంచి జూన్ 1 వరకు యూరప్ పర్యటనకు సీఎం అనుమతి కోరారు.లండన్, ఫ్రాన్స్, స్విట్జర్లాండ్‌లో పర్యటించేందుకు వీలుగా అనుమతి ఇవ్వాలని పిటిషన్ దాఖలు చేశారు. ఆయన విదేశీ పర్యటనకు అనుమతి ఇవ్వొద్దని సీబీఐ కోరింది. ఇరు వైపులా వాదనలు విన్న కోర్టు జగన్ విదేశీ పర్యటనకు అనుమతిస్తూ మంగళవారం ఆదేశాలు జారీ చేసింది. ఫోన్ నంబర్, మెయిల్ ఐడీ వివరాలు కోర్టుకు, సీబీఐకి సమర్పించాలని జగన్‌ను ఆదేశించింది.

# జిల్లాలో సార్వత్రిక ఎన్నికల ఓటింగ్ ప్రశాంతం..!

### -జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు

కడప, మే 14(తరణం బ్యూరో)సార్వత్రిక ఎన్నికల ఓటింగ్ ప్రక్రియ జిల్లాలో ప్రశాంతంగా జరిగిందని.. జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు పేర్కొన్నారు.సార్వత్రిక ఎన్నికలు - 2024 ఎన్నికల్లో భాగంగా... సోమవారం జిల్లా వ్యాప్తంగా అన్ని పోలింగ్ కేంద్రాలలో ఓటింగ్ ప్రక్రియ సజావుగా, ప్రశాంతంగా సాగిందన్నారు.సోమవారం ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ సమయం కాగా.. నిర్ణీత సమయానికి పోలింగ్ కేంద్రంలోకి చేరుకున్న వారందరూ ఓటుహక్కు వినియోగించుకునేంత వరకు పోలింగ్ కొనసాగింది. గత ఎన్నికల కంటే ఈ సారి ఓటర్లు అధికంగా తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు. అన్ని రకాల భద్రత ఏర్పాట్లు చేపట్టడంతో.. చిన్న చిన్న స్థానిక సంఘటనలు మినహా మొత్తం మీద జిల్లాలో ఓటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా జరిగేందుకు సహకరించిన అందరికి కృతజ్ఞతలు కలెక్టర్ తెలిపారు. కాగా.. సోమవారం ఓటింగ్ ప్రక్రియ ప్రారంభమైనప్పటి నుండీ కలెక్టరేట్ లోని ఐసిసి, స్పందన హాలులో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ లో వెబ్ కాస్టింగ్ ద్వారా పోలింగ్




జిల్లా కలెక్టర్ వి.విజయరామరాజు, జిల్లా ఎన్నికల కంట్రోల్ రూమ్ పర్యవేక్షకులు ప్రవీణ్ చంద్, అసిస్టెంట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ లతో కలిసి పోలింగ్ సరళిని పర్యవేక్షించారు.

# ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

### కడప జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ కం సీనియర్ సివిల్ జడ్జి- ఎస్. బాబా ఫక్రుద్దీన్






కడప, మే 14 (తరణం ప్రతినిధి) కడప జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ కం సీనియర్ సివిల్ జడ్జి- ఎస్. బాబా ఫక్రుద్దీన్ కడప నగరం లో ఉన్న మహిళా కారాగారంను విజిట్ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి అని అన్నారు, ఉచిత న్యాయ సహాయము, న్యాయ సహాయము రక్షణ సలహా వ్యవస్థ ను, పారా లీగల్ వాలంటరీలు, లీగల్ ఎయిడ్ క్లినిక్స్ విధి విధానాలు తెలియజేశారు. అనంతరం ఖైదీల భోజనాలను పరిశీలించారు, ఏవైనా సమస్యలుంటే జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కడప వారిని సంప్రదించవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్నెంట్ కృష్ణవేణి, డిప్యూటీ జైలర్, మహిళా పారా లీగల్ వాలంటరీలు, మహిళ ఖైదీలు పాల్గొన్నారు

# మధ్యవర్తిత్వం అనే అంశంపై అవగాహన కార్యక్రమము

### కడప జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ కం సీనియర్ సివిల్ జడ్జి - ఎస్. బాబా ఫక్రుద్దీన్



కడప, మే 14 (తరణం ప్రతినిధి )కడప జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ కం సీనియర్ సివిల్ జడ్జి – ఎస్. బాబా ఫక్రుద్దీన్ కోర్టు ప్రాంగణం లో ఉన్న న్యాయ సేవా సదన్, కడప నందు కడప బార్ అసోసియేషన్ సభ్యులకు మరియు న్యాయవాదులకు "మధ్యవర్తిత్వం అనే అంశంపై" అవగాహన కార్యక్రమము నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మధ్యవర్తిత్వం అనేది ఒక ప్రక్రియ, ఇది వివాదాలను



పరిష్కరిస్తున్న మంచి పద్ధతి, ఇది ఖర్చు మరియు సమయాన్ని ఆదా చేస్తుంది, విభాగం 89 సీపీసీ , ఆర్డర్ 1 రూల్ 10. ప్రత్యామ్నాయ వివాదం స్పష్టత మరియు మధ్యవర్తిత్వ నియమాలు 2017, సుప్రీం కోర్ట్ మధ్యవర్తిత్వం రాజీనామా మరియు ప్రాజెక్ట్ కమిటీ నిబంధనలు 2015, మధ్యవర్తిత్వ చట్టం 2023, సెక్షన్ 89 ఆర్డర్స్ %శ% ఎల్ఏ , 1సి , 1డి మరియు ఏ యొక్క సివిల్ ప్రొడక్షన్ కోడ్ 1908, మధ్యవర్తిత్వం మరియు రాజీ చట్టం 1996 స్థాపనలను చేయడానికి నిబంధనలను చేస్తుంది, మీడియేషన్ యాక్ట్ 2023, సెక్షన్.6, 320 సీఆర్పీ సీ , మొదలగు అంశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఎన్.హరిబాబు, డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఎమ్. శాంత, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ పి.మనోహర్, మధ్య వర్తిత్వ న్యాయవాది చంద్రకాంతమ్మ, బారు ప్రెసిడెంట్ గుర్రప్ప మరియు న్యాయవాదులు పాల్గొన్నారు.

# స్ట్రాంగ్ రూములలో భద్రపరిచిన ఈవీఎంలు

### జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిషోర్



అన్నమయ్య మే 14 (తరణం బ్యూరో)స్ట్రాంగ్ రూములలో పోల్డ్ ఈవీఎంలను పకడ్బందీగా భద్రపరచడం జరిగిందనిజిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిషోర్ పేర్కొన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిషోర్, ఎన్నికల అబ్జర్వర్ లు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి జిల్లాలోని పోలింగ్ కేంద్రాల నుంచి వచ్చిన ఈవీఎంలను శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాల లోని స్ట్రాంగ్ రూములలో పగడ్బందీగా భద్రపరిచి సీల్ వేయడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ మాట్లాడుతూ... అన్నమయ్య జిల్లాలోని పార్లమెంటు మరియు అసెంబ్లీకి సంబంధించినియోజకవర్గాల వారీగా రాజంపేట, కోడూరు, రాయచోటి, తంబళ్లపల్లి, పీలేరు, మదనపల్లి, 6 నియోజకవర్గాలకు సంబంధించిన పోల్డ్ ఈవీఎంలను శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాల స్ట్రాంగ్ రూమ్ కు తరలించి సీల్ వేయడం జరిగిందన్నారు. జూన్ 4వ తేదీ కౌంటింగ్ సందర్భంగా అదే రోజు ఉదయం అబ్జర్వర్లు, వివిధ రాజకీయ పార్టీల నాయకుల సమక్షంలో సీల్ తొలగించి కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభించడం జరుగుతుందన్నారు. అంతవరకు స్ట్రాంగ్ రూముల దగ్గర అత్యంత పకడ్బందీగా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్, డిఆర్వో సత్యనారాయణ, ఆర్డీవోలు, ఎన్నికల నిర్వహణ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రసంగాలను సరిదిద్దుకోండి...

### అగ్ర నేతలకు 'ఈసీ' సూచన!

దిల్లీ: మే 14 (తరణం బ్యూరో)దేశంలో లోక్‌సభ ఎన్నికల సందడి కొనసాగుతోంది. మొత్తం ఏడు విడతల పోలింగ్‌లో ఇప్పటివరకు నాలుగు విడతలు ముగిశాయి. మరోవైపు..ప్రచారంలో భాగంగా ప్రధాన పార్టీలు తమదైన విమర్శనాస్త్రాలతో ప్రత్యర్థులపై విరుచుకుపడుతున్నాయి. ఈ క్రమంలోనే ప్రచార ఉపన్యాసాల విషయంలో అగ్ర నేతలకు ఎన్నికల సంఘం కీలక సూచనలు చేసింది. ఎన్నికల వేళ ఆయా పార్టీల అగ్ర నాయకుల నుంచి మంచి ప్రసంగాలను ఆశిస్తారని.. దీంతో వారు ఆమేరకు నడుచుకోవాలని సూచించింది. దేశ సామాజిక నిర్మాణాన్ని దెబ్బతీయకుండా ఉండేందుకుగాను తదుపరి ప్రచారంలో తమ ప్రసంగాలను సరిదిద్దుకోవాల్సిన బాధ్యత వారిపై ఉందని స్పష్టంచేసింది.మార్చి 16న సార్వత్రిక ఎన్నికల ప్రకటన వెలువడిన వెంటనే దేశవ్యాప్తంగా ప్రవర్తనా నియమావళి అమల్లోకి వచ్చింది. ఈక్రమంలోనే ఎన్నికల కోడ్ అమలుపై ఈసీ తాజాగా తన రెండో నివేదికను విడుదల చేసింది. తమవద్ద నమోదైన 90 శాతానికిపైగా ఫిర్యాదులను పరిష్కరించినట్లు వెల్లడించింది. కాంగ్రెస్, భాజపాకు సంబంధించిన కొన్ని ఫిర్యాదులు




మినహా ఆయా పార్టీల నుంచి వచ్చిన పెద్ద కేసులేవీ పెండింగ్‌లో లేవని తెలిపింది. "దేశంలో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చి దాదాపు రెండు నెలలు పూర్తయ్యింది. ఇప్పటివరకు జరిగిన ప్రచారం చాలావరకు హింసారహితంగా, ప్రలోభాలు, గందరగోళానికి తావులేకుండా సాగింది" అని పేర్కొంది. జూన్ 1న చివరి దశ పోలింగ్ ముగియనుండగా.. 4న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు

# ఒంగోలు రైస్ ఇంజనీరింగ్ కాలేజీకి చేరిన ఈ. వి. ఎం.లు

### -కలెక్టర్ .ఏ.ఎస్. దినేష్ కుమార్,

ఒంగోలు మే 14 (తరణం బ్యూరో)పోలింగ్ ప్రక్రియను విజయవంతంగా ముగించుకుని ఒంగోలు శివారులోని రైస్ ఇంజనీరింగ్ కాలేజీకి చేరిన ఈ. వి. ఎం.లను అధికారులు ఇక్కడి సెంట్రలైజ్డ్ స్ట్రాంగ్ రూములలో భద్రపరిచామని కలెక్టర్ .ఏ.ఎస్. దినేష్ కుమార్ అన్నారు. ఒంగోలు, సంతనూతలపాడు, కొండపి నియోజకవర్గాలలో పోలింగ్ అనంతరం సోమవారం అర్ధరాత్రి ( మంగళవారం తెల్లవారుజామున) పటిష్ట భద్రత మధ్య ఈ.వి.ఎం.లు. ఇతర పోలింగ్ సామాగ్రితో సిబ్బంది ఇక్కడకు చేరారు. అప్పటికే వీరికి మంచి భోజనము, ఇతర సదుపాయాలు కల్పించిన అధికారులు. అనంతరం పోలింగ్ సామాగ్రిని స్వీకరించి, వాటిని చెక్ చేసుకుని, స్ట్రాంగ్ రూములలో భద్రపరిచారు. కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్, ఎస్పీ .గరుడ్ సుమిత్ సునీల్ దగ్గరుండి ఈ ఏర్పాట్లను పరిశీలించి పోలింగ్ సిబ్బందితో ప్రత్యేకంగా మాట్లాడారు.పోలింగ్ అనంతరం సోమవారం తాత్కాలిక స్ట్రాంగ్ రూములలో భద్రపరిచిన దర్శి, మార్కాపురం, ఎర్రగొండపాలెం. కనిగిరి. గిద్దలూరు నియోజక వర్గాల ఈ.వి.ఎం.లు మంగళవారం రైస్ కాలేజీకి చేరాయి. పటిష్ట భద్రత మధ్య ఆయా నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారుల పర్యవేక్షణలో ప్రత్యేక కంటైనర్ వాహనాల్లో వచ్చిన వీటిని అప్పటికే సిద్ధం చేసిన స్ట్రాంగ్ రూములో అధికారులు భద్రపరిచారు. ఈ.వి.ఎం.లకు ఏ విధమైన ప్రమాదమూ జరగకుండా స్ట్రాంగ్ రూములలో అన్ని భద్రతాపరమైన ఏర్పాట్లను చేశారు. అనంతరం రాజకీయ పార్టీల సమక్షంలో స్ట్రాంగ్




.అరవింద్ కుమార్ చౌరాసియా, మయూర్ కె.మెహతా ఈ ప్రక్రియను పరిశీలించారు. అసిస్టెంట్ కలెక్టర్ శౌర్య మన్ పటేల్, ఏఎస్.పి.నాగేశ్వరరావు, డి.ఆర్.ఓ. ఆర్. శ్రీలత, ఇతర అధికారులు కూడా ఉన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు వైసీపీ తరుపున దామరాజు క్రాంతికుమార్, టీడీపీ నుంచి అనిల్, బీజేపీ నుంచి బసినేపల్లి రాజశేఖర్, గుర్రం సత్యం, కాంగ్రెస్ నుంచి రసూల్, బి.ఎస్.పి యర్రయ్య. పోటీ చేస్తున్న అభ్యర్థుల తరపు ప్రతినిధులు పాల్గొన్నారు .

OWNED, PRINTED AND PUBLISHED BY KANAGUDURU NAGINI, PRINTED AT MARUTHI WEB PRINTERS, DOOR NO. 31/41 DEVUNI KADAPA, PATHAKADAPA, PATHAKADAPA VIL - LAGE, CUDDAPAH MANDAL, Y.S.R / KADAPA DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT 31/41 BRAHMIN STREET, DEVUNI KADAPA, PATHA KADAPA, YSR/KADAPA-516002, DISTRICT KADAPA, ANDHRA PRADESH. EDITOR : N. ANJANEYA REDDY. RNI NO: APTEL/2016/69526, Cell : 7013748049 Email: tharanamkvsm@gmail.com.